# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మెన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 327 పేజీలు - 6 గురువారం 17 అక్టోబర్ 2024


## ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్కు తప్పిన ప్రమాదం

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16 : కేంద్ర ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్కు త్రుటిలో ప్రమాదం తప్పింది. ప్రతికూల వాతావరణం కారణంగా రాజీవ్ కుమార్ ప్రయాణిస్తున్న హెలికాప్టర్ అత్యవసరంగా ల్యాండ్ అయింది. ఉత్తరాఖండ్ అదనపు సీఈవోతో కలిసి ఆయన ఆ రాష్ట్రంలోని మున్సియారి ప్రాంతానికి వెళుతుండగా ఫిథోర్గఢ్ జిల్లాలో ఈ ఘటన జరిగింది. హెలికాప్టర్ను సురక్షితంగా ల్యాండింగ్ చేయడంతో అందులోని వారంతా సురక్షితంగా బయటపడినట్లు ఉత్తరాఖండ్ ప్రభుత్వం తెలిపింది. వారు ప్రయాణిస్తున్న హెలికాప్టర్ ఇక్కడి పర్వత ప్రాంతాల మీదుగా ప్రయాణిస్తున్న సమయంలో ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. అప్రమత్తమైన పైలట్ అత్యవసర ల్యాండింగ్ చేసినట్లు అధికారులు తెలిపారు.

## రూ.80వేల కోట్లు ఏం చేశారు?: కేటీఆర్.. ఇవిగో లెక్కలు: భట్టి విక్రమార్క



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16 : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి రూ.49వేల కోట్లకు పైగా రుణాలు తీసుకోవడంతో పాటు, రూ.56 వేల కోట్లకు పైగా పాత అప్పులు, వడ్డీలు చెల్లించినట్టు ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క ప్రాజెక్టు అయినా కట్టిందా? డబ్బులు ఎవరి జేబుల్లోకి వెళ్లాయని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం అప్పులు, వ్యయంపై ఉప ముఖ్యమంత్రి కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. 2023 డిసెంబరు నుంచి 2024 అక్టోబరు 15 వరకు వివరాలు వెల్లడించింది. అక్టోబరు 15 వరకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న రుణాలు మొత్తం రూ.49,618 కోట్లు అని భట్టి విక్రమార్క తెలిపారు. ఇదే సమయంలో పాత అప్పులు, వడ్డీల కోసం రూ.56, 440 కోట్లు చెల్లించినట్టు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేసిన మూలధన

వివరాలు 2లో

## మెదక్ జిల్లాలో ఘోర ప్రమాదం..

### - ఏడుగురి మృతి



తొలి అక్షరం/శివ్వంపేట:అక్టోబర్ 16 : మెదక్ జిల్లా శివ్వంపేట మండలం ఉసిరికపల్లి వద్ద బుధవారం సాయంత్రం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కారు అదుపుతప్పి కాల్వలోకి దూసుకెళ్లిన ఘటనలో ఏడుగురు మృతి చెందారు. రహదారిపై గుంతల వల్ల కారు అదుపు తప్పి కల్వర్టును ఢీకొంది. ఆ తర్వాత ఎగిరి పక్కనే ఉన్న కాల్వలో పడింది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న ఏడుగురు నీటమునిగి అక్కడికక్కడే మృతి చెందారు. నామ్‌సింగ్ భార్య శాంతి (38), కుమార్తె మమత (12) సీతారాంతండాకు చెందిన అనిత (35), హిందూ (13), శ్రావణి (12).. తలపల్లితండాకు చెందిన శివరాం (56), దుర్గి (45) ఘటనలో ప్రాణాలు కోల్పోయారు. డ్రైవింగ్ చేస్తున్న నామ్‌సింగ్‌కు తీవ్ర గాయాలయ్యాయి. ఒకే కుటుంబానికి చెందిన వీరంతా తూప్రాన్ దగ్గర ముత్యాలమ్మ గ్రామ దేవత ఆలయానికి వెళ్లి వస్తుండగా ప్రమాదం జరిగింది. మృతదేహాలను తుప్రాన్ ఆస్పత్రికి తరలించారు. **సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..** ఈ ఘటనపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను అడిగి తెలుసుకున్నారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్య చికిత్స, అవసరమైన సాయం అందించాలన్నారు.



## సీఎం రేవంత్‌ను కలిసిన దేవిశ్రీప్రసాద్

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16 : తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కను సంగీత దర్శకుడు దేవిశ్రీ ప్రసాద్ కలిశారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో ఆయనతో మర్యాద పూర్వకంగా భేటీ అయ్యా రు. 19న గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించనున్న మ్యూజిక్ కాన్సర్ట్‌కు రేవంత్, భట్టివిక్రమార్కను దేవిశ్రీ ప్రసాద్ ఆహ్వానం పలికారు. ఆయనతో పాటు నిర్మాత బండ్ల గణేశ్ ఉన్నారు.

## బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకే హైడ్రా: కేటీఆర్



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16 : కూకట్‌పల్లిలో 1980లో కాంగ్రెస్ ప్రభుత్వమే 20 వేల మందికి పట్టాలు ఇచ్చిందని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. అవే ఇళ్లను ఇప్పుడు ఆక్రమణలని అంటున్నారని విమర్శించారు. హైదరాబాద్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదలకు అండగా


వివరాలు 2లో

## జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి..

### - పలువురు ఐఏఎస్‌లకు అదనపు బాధ్యతలు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16: తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్‌ల స్థానాల్లో రాష్ట్ర ప్రభుత్వం ఇన్‌ఛార్జిలను నియమించింది. డీవోపీటీ ఆదేశాల మేరకు తెలంగాణ నుంచి వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి రిలీవ్ అయ్యారు. టూరిజంశాఖ ముఖ్య కార్యదర్శిగా ఎన్.శ్రీధర్, విద్యుత్‌శాఖ ముఖ్య కార్యదర్శిగా సందీప్ కుమార్ సుల్తానియా, మహిళా సంక్షేమశాఖ కార్యదర్శిగా టి.కె.శ్రీదేవి, జీహెచ్ఎంసీ కమిషనర్‌గా ఇలంబర్తి, ఆరోగ్యశ్రీ హెల్త్‌కేర్ ట్రస్ట్ సీఈవోగా ఆర్.వి.కర్ణన్, ఆయుష్ డైరెక్టర్‌గా క్రిస్టినాకు అదనపు బాధ్యతలు అప్పగిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.

## ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం దీపావళి బొనాంజా.. డీఏ పెంపు



తొలి అక్షరం/దిల్లీ:అక్టోబర్ 16 : ప్రభుత్వ ఉద్యోగులకు కేంద్రం శుభవార్త చెప్పింది. దీపావళి కానుకగా కరవు భత్యాన్ని డీఏ 3శాతం పెంచేందుకు కేంద్ర కేబినెట్ ఆమోద ముద్ర వేసింది. ఈ మేరకు కేంద్రమంత్రి అశ్వినీ వైష్ణవ్ బుధవారం వెల్లడించారు. తాజా పెంపుతో ఇప్పటివరకు ఉన్న 50శాతం డీఏ 53 శాతానికి చేరనుంది. ఈ ఏడాది జులై 1వ తేదీ నుంచే దీన్ని అమలు చేయనున్నట్లు కేంద్రమంత్రి తెలిపారు. దీని వల్ల కేంద్ర ఖజానాపై రూ.9448 కోట్ల అదనపు భారం పడనుందని పేర్కొన్నారు. డీఏ పెంపుతో దాదాపు కోటి మంది ఉద్యోగులు, పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారు. కాగా.. సార్వత్రిక ఎన్నికలకు ముందు ఈ ఏడాది మార్చిలో డీఏను 4శాతం పెంచిన సంగతి తెలిసిందే. ఏటా రెండుసార్లు కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డీఏను కేంద్రం సవరిస్తూ ఉంటుంది. పెరుగుతున్న ధరలకు పరిహారంగా ఉద్యోగులు, పెన్షనర్లకు ఈ కరవు భత్యాన్ని అందజేస్తారు.

## అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

- మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు
- మంత్రి కేటీఆర్ ఆరోపణలకు మంత్రి సీతక్క కౌంటర్



తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16 : పదేళ్ల పాలనలో లక్షల కోట్ల అప్పులు చేశారు. కాళేశ్వరం, మిషన్ భగీరథ లాంటి ప్రాజెక్టుల పేరుతో అందినకాడికి అప్పులు తీసుకున్నారు. ఈ లెక్కలన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక బయటపెట్టింది. అసెంబ్లీ సాక్షిగా అన్ని వివరాలను ప్రజల ముందు ఉంచింది. అధిక అప్పుల వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఎలా ఉందో కూడా వివరించింది. అయినా కూడా తాము మ్యానేజ్ చేస్తూ ఇచ్చిన హామీలను అమలు చేస్తామని స్పష్టం చేసింది. అయితే, 10 నెలల కాంగ్రెస్ పాలనలో రూ.80వేల కోట్లకు పైగా అప్పులు చేసినట్టు మాజీ మంత్రి కేటీఆర్ ఆరోపించారు. దీనికి మంత్రి సీతక్క కౌంటర్ ఇవ్వడంతో

వివరాలు 2లో

## ఏపీ, తెలంగాణ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్ అధికారులు

తొలి అక్షరం/హైదరాబాద్,అక్టోబర్ 16 : పునర్విభజన చట్టం ప్రకారం కేటాయించిన రాష్ట్రాల్లో రిపోర్ట్ చేయాలని డిపార్ట్‌మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ ట్రైనింగ్ విభాగం (డీఓపీటీ) ఐఏఎస్ అధికారులను ఆదేశించిన విషయం తెలిసిందే. డీవోపీటీ ఉత్తర్వులను రద్దు చేయాలని కోరుతూ ఐఏఎస్ అధికారులు క్యాట్, హైకోర్టును ఆశ్రయించినా ఊరట దక్కలేదు. ఈ నేపథ్యంలో తెలంగాణ నుంచి ఏపీకి వెళ్లాల్సిన వాణిప్రసాద్, వాకాటి కరుణ, రొనాల్డ్ రాస్, ఆమ్రపాలి తెలంగాణ నుంచి రిలీవ్ అయ్యారు. ఏపీ నుంచి రిలీవ్ అయిన ఐఏఎస్ లు సృజన, హరికిరణ్, శివశంకర్ తెలంగాణ సీఎస్ శాంతికుమారికి రిపోర్టు చేశారు.





## దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ

- త్వరలో రైతు భరోసా
- రైతులకు అనుకూలంగా ప్రభుత్వం
- 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లిస్తాం
- అనేక నిర్ణయాలు తీసుకున్నామన్న కోమటిరెడ్డి
- పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ
- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు వెల్లడి



తొలి అక్షరం/నల్లగొండ,అక్టోబర్ 16 : రైతు సంక్షేమ కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తున్నదని రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. బుధవారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రం సపంలోని ఎస్ఎల్‌బీసీ

వివరాలు 2లో

## ఇన్సులిన్ ఇవ్వకపోతే ఆరోజే చనిపోయేవాడిని: కేజ్రీవాల్



తొలి అక్షరం/దిల్లీ:అక్టోబర్ 16 : మద్యం కుభకోణం కేసులో అరెస్టైన ఆప్ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ఇటీవల విడు దలైన విషయం తెలిసిందే. ఈ క్రమంలో తాజాగా ఆయన భాజపాపై తీవ్ర ఆరోపణలు చేశారు. జైల్లో ఉన్న తనకు ఇన్సులిన్ ఇవ్వకుండా చంపేందుకు భాజపా కుట్ర పన్నిందని ఆరోపించారు. ఈ మేరకు బుధ వారం జనసంపర్క్ కార్యక్రమంలో ఆయన వ్యాఖ్యానించారు. అయితే తిహాడ్ జైలు అధికారవర్గాలు ఈ ఆరోపణలను ఖండించాయి. ఆయనకు అన్ని వైద్య సౌకర్యాలు కల్పించినట్టు స్పష్టం

వివరాలు 2లో

# లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు

**- అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు**

**- మేయర్ సహా 15 మంది మృతి**

**తొలి అక్షరం/లెబనాన్,అక్టోబర్ 16:** లెబనాన్‌పై ఇజ్రాయెల్ మరోసారి భీకరదాడులు కొనసాగించింది. దక్షిణ లెబనాన్‌లోని నబాటీహ్‌లోని మునిసిపాలిటీ భవనాలపై మంగళవారం అర్ధరాత్రి ఇజ్రాయెల్ వైమానిక దాడులు జరిపింది. ఈ దాడుల్లో మేయర్ అహ్మద్ కహిల్ మరణించినట్లుగా నబాతియే ప్రావిన్స్ గవర్నర్ హువైదా టర్క్ ప్రకటించారు. మేయర్‌తో సహా 15మంది ప్రాణాలు కోల్పోయినట్లుగా అధికారిక వర్గాలు వెల్లడించాయి. దాడిలో కూలిన భవనాల శిథిలాల నుంచి 15 మృతదేహాలను వెలికి తీశామని.. సహాయక చర్యలు ఇంకా కొనసాగుతున్నాయని లెబనాన్ సివిల్ డిఫెన్స్ పేర్కొంది.ఆదివారం దక్షిణ లెబనాన్‌లోని ఐక్యరాజ్యసమితి శాంతి పరిరక్షక దళాలపై ఇజ్రాయెల్ సైన్యం చేసిన దాడుల్లో 15 మంది ఐరాస సైనికులు గాయపడ్డారు. హిజ్బుల్లాకు పట్టున్న ప్రాంతాల నుంచి తక్షణమే ఐరాస దళాలు వైదొలగాలని ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు డిమాండ్ చేశారు. దక్షిణ లెబనాన్‌పై భూతల దాడులు మొదలైనప్పటి నుంచి ఇప్పటివరకు 250 మందికి పైగా హెజ్బుల్లా ఫైటర్లు మరణించినట్లు ఐడీఎఫ్ వెల్లడించింది.

# ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం

**- పెట్రోల్ ట్యాంకర్ పేలి 100 మంది మృతి**

**తొలి అక్షరం/జిగావా,అక్టోబర్ 16:** ఉత్తర నైజీరియాలో ఘోర విషాదం చోటుచేసుకుంది. ఇంధన ట్యాంకర్ పేలి 100 మంది మృతిచెందగా.. 50 మందికి పైగా గాయపడినట్లు బుధవారం పోలీసులు తెలిపారు. ఉత్తర జిగావా రాష్ట్రంలో రహదారిపై పెట్రోల్ ట్యాంకర్ బోల్తా పడింది. అయితే సమీపంలో ఉన్న స్థానికులకు ఈ సమాచారం తెలిసింది. రోడ్డుపై పడిన ఇంధనాన్ని సేకరించే పనిలో ఉండగా హఠాత్తుగా మంటలు అంటుకుని ట్యాంకర్ పేలిపోయింది. దీంతో భారీగా మంటలు చెలరేగి పెద్ద ఎత్తున ప్రజలు ప్రాణాలు కోల్పోయారని పోలీసులు వెల్లడించారు. మంగళవారం అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో ట్యాంకర్ ప్రమాదానికి గురైంది. డ్రైవర్ నియంత్రణ కోల్పోవడంతో హైవేపై బోల్తా పడింది. ప్రజలు పెట్రోల్ తీసుకుంటుండగా ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి ట్యాంకర్ ఒక్కసారిగా పేలిపోయింది. క్షతగాత్రుల్లో కొందరి పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని సమాచారం. ట్యాంకర్‌కు దూరంగా ఉండమని ప్రజలను హెచ్చరించినప్పటికీ ఎవరూ వినిపించుకోలేదని, ఒక్కసారిగా మంటలు ఎగబడటంతో భారీగా ప్రాణనష్టం జరిగిందని అధికారులు చెప్పారు.

## రూ.80వేల కోట్లు ఏం చేశారు?: కేటీఆర్.. ఇవిగో లెక్కలు: భట్టి విక్రమార్క

(మొదటి పేజీ తరువాయి)

వ్యయం రూ.21,881 కోట్లని డిప్యూటీ సీఎం చెప్పారు. రుణమాఫీ, రైతు భరోసా, చేయూత, విద్యుత్, బియ్యం, గ్యాస్ రాయతీలు, మహాలక్ష్మి పథకం, గృహజ్యోతి, స్కాలర్ షిప్‌లు, ఆర్టీసీ, కల్యాణలక్ష్మి పథకాల కోసం రూ.54,346 కోట్లు ఖర్చు చేసినట్లు వివరించారు. ప్రతి నెలా ఒకటో తేదీనే ఉద్యోగుల జీతాల చెల్లింపులు చేస్తున్నట్లు తెలిపారు.

# బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకే హైడ్రా: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

ఉంటామని.. రక్షణ కవచంలా నిలుస్తామన్నారు. రేవంత్‌రెడ్డి పంపే బుల్డోజర్లకు తాము అడ్డంగా నిలబడతామని చెప్పారు. హైదరాబాద్‌లో ఎస్టీపీలు(మురుగు నీటి శుద్ధి కేంద్రాలు), ఎస్ఎన్‌డీపీ పనులను పరిశీలిస్తామని పేర్కొన్నారు."బస్తీల్లోకి వెళ్లి భరోసా కల్పిస్తాం.. లీగల్ సెల్ ద్వారా అండగా ఉంటాం. హైడ్రా వసూళ్లతోనే నాంపల్లిలో కాంగ్రెస్, మజ్లిస్ నేతల గొడవ జరిగింది. రాడార్ స్టేషన్‌తో స్థానికులకు ఒక్క ఉద్యోగం కూడా రాదు. పర్యావరణానికి నష్టం కలిగించే ప్రాజెక్టుకు అనుమతి ఎలా ఇస్తారు? మూసీ సుందరీకరణకు రూ.లక్షా 50 వేల కోట్లు ఎలా తెస్తారు? ప్రభుత్వ అనాలోచిత విధానాలతోనే పేదలకు ఇబ్బందులు. సరైన ప్రణాళిక లేకుండా ఇష్టం వచ్చినట్లు ముందుకెళ్తున్నారు. మూసీ విషయంలో రోజుకోమాట మాట్లాడుతున్నారు. దీని పరిధిలోని పేదల ఇళ్లు కూలుస్తామని అంటున్నారు. బిల్డర్లు, వ్యాపారవేత్తలను భయపెట్టేందుకు హైడ్రాను తీసుకొచ్చారు. మూసీ పేరుతో జరుగుతున్న దోపిడీని ప్రజల్లోకి తీసుకెళ్తాం. మురుగునీటి శుద్ధి కేంద్రాలను వంద శాతం మేమే పూర్తిచేశాం" అని కేటీఆర్ తెలిపారు.



# అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు?

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్ర అప్పులపై మరోసారి చర్చ జరుగుతోంది.రేవంత్ కుర్చీ ఎక్కిన రోజు నుండి తెచ్చిన మొత్తం అప్పులు 80,500 కోట్లు అని, 10 నెలల్లో ఇదో రికార్డ్ అని విమర్శించారు కేటీఆర్. అప్పు తప్పు అన్నోళ్లని ఇప్పుడు దేనితో కొట్టాలని సెటైర్లు వేశారు."ఎన్నికల హామీలేవీ తీర్చలేదు. ఏ కొత్త సాగునీటి ప్రాజెక్టు కట్టలేదు. మరి ముఖ్యమంత్రి తెస్తున్న అప్పు ఏమైనట్టు? 80 వేల కోట్ల ధనం ఎవరి జేబులోకి వెళ్లినట్టు? బడా కాంట్రాక్టర్ల బిల్లులకే ధారాదత్తం చేస్తున్నారా? కమిషన్ల కోసం కక్కుర్తి పడే అప్పులు తెస్తున్నారా? అప్పు శుద్ధ తప్పు అని ప్రచారంలో ఊదరగొట్టి అవే అప్పుల కోసం ముఖ్యమంత్రి పాకులాడటమేంటి? బీఆర్ఎస్ హయాంలో అప్పులు తీసుకుని ప్రాజెక్టులు కట్టాం. ప్రతి పైసాతో మౌలిక సదుపాయాలు పెంచాం. తీసుకున్న రుణంతో దశాబ్దాల కష్టాలు తీర్చాం" అని అన్నారు కేటీఆర్. కానీ, రేవంత్ రెడ్డి తెస్తున్న అప్పుల అడ్రస్ ఎక్కడుందని ప్రశ్నించారు. రుణమాఫీ చేయకుండా, రైతుభరోసా వేయకుండా, కొత్త ప్రాజెక్టు కట్టకుండా, నెలలపాటు జీతాలు ఇవ్వకుండా, ఇన్ని వేలకోట్లు ఏమైనట్టు? ఎవరి జేబుల్లోకి వెళ్లినట్టు అంటూ ప్రశ్నల వర్షం కురిపించారు. సొంత ఆస్తులు పెంచుకోవడానికి అప్పులు చేయడం క్షమించరాని నేరం, తెలంగాణ రాష్ట్ర భవిష్యత్తుకు పెను ప్రమాదం అంటూ విమర్శించారు. అప్పులపై కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మండిపడ్డారు మంత్రి సీతక్క. "తొమ్మిదన్నరేళ్లలో మీరు చేసిన అప్పులకు వడ్డీలు కట్టడానికి కొత్త అప్పులు చేయాల్సిన దుస్థితిని తీసుకొచ్చింది ఎవరు? అప్పుల వారసత్వానికి ఆద్యులు ఎవరు? మీ హయాంలో అక్షరాలా రూ.7 లక్షల కోట్ల అప్పులు చేశారు. వాటికి కిస్తీలు, వడ్డీల కోసం ప్రతిరోజు టంచన్‌గా రూ.207 కోట్లు చెల్లించాల్సి వస్తోంది. "మీ నిర్వాకంతో గాడి తప్పిన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతూ, ఈ 10 నెలల కాలంలో 18 వేలకోట్ల పంట రుణాలను ప్రజా ప్రభుత్వం మాఫీ చేసింది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, మహిళల వంటింటి భారం దించేందుకు రూ.500 కే గ్యాస్ సిలిండర్, సామాన్యులకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ వంటి పథకాలను అమలు చేస్తున్నాం. ఇప్పటికే 60 వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను భర్తీ శాం. ఇందిరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డులు, ఇంటిగ్రేటెడ్ గురుకులాల ఏర్పాటు, ఇలా ఎన్నో ప్రతిష్టాత్మక పథకాలకు శ్రీకారం చుట్టాం. అయినా మీరు అప్పులు, బకాయిలు, హామీల గురించి నీతులు చెప్పడం దెయ్యాలు వేదాలు వల్లించినట్లే ఉంది" అంటూ మండిపడ్డారు సీతక్క.

# ఇన్సులిన్ ఇవ్వకపోతే ఆరోజే చనిపోయేవాడిని: కేజ్రీవాల్

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. 'నాకు మధుమేహం లెవల్స్ పెరగడంతో.. రోజు నాలుగు ఇన్సులిన్ ఇంజెక్షన్లు తీసుకుంటాను. జైల్లో ఉన్న నేను ఇన్సులిన్ తీసుకోకపోతే కిడ్నీలు పాడైపోయి చనిపోయేలా వాళ్లు (భాజాపాను ఉద్దేశిస్తూ) కుట్రలు పన్నారు. మీ అందరి ఆశీస్సులతో నేను బయటకు వచ్చాను. గత 10 ఏళ్లలో లెఫ్టినెంట్ గవర్నర్‌ను అడ్డంపెట్టుకుని ఢిల్లీలో అనేక అభివృద్ధి ప్రాజెక్టులు ఆపేందుకు ప్రయత్నించారు. కానీ, నేను వారి ప్రయత్నాలను తిప్పికొట్టాను. ఢిల్లీలో పనులు ఎందుకు ఆపాలనుకుంటున్నారు?. పంజాబ్‌లో మా పార్టీ విజయం సాధించాక.. ఢిల్లీలో పనులు ఆపకపోతే దేశవ్యాప్తంగా ఆప్ అధికారంలోకి వస్తుందని భయపడుతున్నారు. నేను జైల్లో ఉండగా ఢిల్లీ అభివృద్ధి పనులు ఆపేశారు. తిరిగి నేను జైలు నుంచి వచ్చాక మా పార్టీ వాటిని ప్రారంభించింది' అని ఆయన పేర్కొన్నారు.ఇక, తాను ఢిల్లీ ముఖ్యమంత్రిగా రాజీనామా చేయడానికి గల కారణాలను వివరిస్తూ ఢిల్లీ ఓటర్లకు కేజ్రీవాల్ లేఖ రాశారు.

# అశోక్‌నగర్‌లో గ్రూప్స్ అభ్యర్థుల ఆందోళన

**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 16:**అశోక్‌నగర్‌లో గ్రూప్స్ అభ్యర్థులు ఒక్కసారిగా రోడ్డుపైకి వచ్చారు. ఈ నెల 21 నుంచి జరగనున్న టీజీపీఎస్సీ గ్రూప్ 1 మెయిన్స్ పరీక్షలు వాయిదా వేయాలని డిమాండ్ చేశారు.గతంలో జరిగిన ప్రిలిమ్స్ పరీక్షలో తప్పులు, జీవో 29ను సవరించిన తర్వాతే పరీక్షలు నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. సమాచారం అందుకున్న చిక్కడపల్లి పోలీసులు అక్కడికి చేరుకొని ఆందోళన చేస్తున్న అభ్యర్థులను అదుపులోకి తీసుకున్నారు. ఇప్పటివరకు 10మందిని అదుపులోకి తీసుకొని చిక్కడపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు సమాచారం.

# నిత్యం నేర్చుకునే దృక్పథంతోనే నేరాల ఛేదన సాధ్యం: డీజీపీ జితేందర్




**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 16:** నిరంతరం నేర్చుకుంటూ, తప్పులు సరిదిద్దుకుంటూ, జాగ్రత్తలు పాటిస్తేనే నేరాల ఛేదన సాధ్యమవుతుందని తెలంగాణ డీజీపీ జితేందర్ తెలిపారు. రాజేంద్రనగర్‌లోని పోలీసు అకాడమీలో తెలంగాణ పోలీసు శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్రస్థాయి మొదటి పోలీస్ డ్యూటీ మీట్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.తెలంగాణలో మొదటి పోలీసు డ్యూటీ మీట్‌లో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమం పోలీసుల్లో బృంద స్ఫూర్తిని పెంచుతుందని తెలిపారు. అన్ని కేసులను సాంకేతిక ఆధారాలతో ఛేదించాలని సూచించారు. న్యాయం జరిగితేనే బాధితులకు పోలీసు వ్యవస్థపై నమ్మకం వస్తుందని చెప్పారు. సమాజ శ్రేయస్సు కోసం పోలీసులు శక్తి వంచన లేకుండా పని చేయాలన్నారు.పోలీసు డ్యూటీ మీట్ ప్రారంభోత్సవానికి ముఖ్యఅతిథిగా సీఎస్ శాంతి కుమారి హాజరయ్యారు. నేటి నుంచి 19వ తేదీ వరకు ఈ కార్యక్రమం కొనసాగనుంది. కార్యక్రమంలో వివిధ జిల్లాలకు చెందిన 400 మంది పోలీసులు పాల్గొన్నారు. దైనందిన డ్యూటీలో భాగంగా కేసుల విచారణలు, మెలకువలపై ఇక్కడ పోటీలు ఏర్పాటు చేశారు. సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్, బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్, ఫొటోగ్రఫీ, వీడియోగ్రఫీ, కంప్యూటర్ అవేర్‌నెస్ తదితరాలపై పోటీలున్నాయి. కేసుల ఛేదన, ఆధారాల సేకరణపై ఉన్నతాధికారులు సూచనలు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో మహేశ్ భగవత్, శిఖా గోయల్ సహా పలువురు పోలీసు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# హైడ్రా మరింత బలపడింది.. ఆ బాధ్యత కూడా మాదే: రంగనాథ్



**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 16 :** మహా నగరంలో ప్రభుత్వ స్థలాల్లో అక్రమ నిర్మాణాలు, అనధికారిక కట్టడాలకు సంబంధించి హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని కమిషనర్ రంగనాథ్ తెలిపారు.అనధికారిక భవనాల కూల్చివేత అధికారం కూడా హైడ్రాకు లభించిందన్నారు. నగరంలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన హైడ్రాకు జీహెచ్ఎంసీ చట్టంలోని అధికారాలను బదిలీ చేస్తూ పురపాలకశాఖ బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది.ఆ ఉత్తర్వులపై స్పందించిన కమిషనర్ రంగనాథ్.. జీహెచ్ఎంసీ చట్ట సవరణతో హైడ్రాకు పూర్తి స్థాయి అధికారాలు వచ్చాయన్నారు. ఇకపై ప్రభుత్వ స్థలాల పరిరక్షణ కోసం హైడ్రానే నోటీసులు జారీ చేస్తుందని స్పష్టం చేశారు. అలాగే కూల్చివేతలు, స్వాధీనం సహా తదితర అధికారాలన్నీ హైడ్రాకు లభించాయని రంగనాథ్ పేర్కొన్నారు. ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల వల్ల హైడ్రా మరింత బలపడిందన్నారు.జీహెచ్ఎంసీ పరిధిలో ఉన్న ప్రాంతాల్లో జీహెచ్ఎంసీ చట్ట ప్రకారం, ఓఆర్ఆర్ పరిధిలోని 27 మున్సిపాలిటీలకు పురపాలక చట్టం ప్రకారం హైడ్రా నడుచుకుంటుందని తెలిపారు. తాజా ఉత్తర్వులతో రానున్న రోజుల్లో అక్రమ నిర్మాణాల పాలిట హైడ్రా మరింత దూకుడుగా వ్యవహరించబోతున్నట్టు తెలుస్తోంది. అయితే, ఇటీవల కొన్ని నిర్మాణాల కూల్చివేతల విషయంలో కోర్టుల నుంచి యథాతథ స్థితి కొనసాగించాలన్న ఆదేశాలు ఉన్న నేపథ్యంలో కొంత ఆచితూచి వ్యవహరిస్తోంది. ప్రస్తుతం కోర్టులు స్టే ఇచ్చిన నిర్మాణాల జోలికి వెళ్లకుండా గతంలో కూల్చివేతల ఆదేశాలున్న వాటిపై హైడ్రా దృష్టి సారిస్తోంది.

# జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం



**తొలి అక్షరం/శ్రీనగర్:అక్టోబర్ 16 :** జమ్మూకశ్మీర్ నూతన ముఖ్యమంత్రిగా ఒమర్ అబ్దుల్లా ప్రమాణస్వీకారం చేశారు. లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆయనతో ప్రమాణం చేయించారు.సురిందర్ కుమార్ చౌదరీ ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. శ్రీనగర్‌లోని షెరి కశ్మీర్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ సెంటర్‌లో జరిగిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ అగ్రనేతలు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంకా గాంధీలు హాజరయ్యారు. వీరితో పాటు ఇండియా కూటమికి చెందిన ఇతర నేతలు వచ్చారు. జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక హోదా రద్దు చేసి, కేంద్ర పాలిత ప్రాంతంగా ప్రకటించిన తర్వాత ఏర్పాటైన తొలి ప్రభుత్వం ఇది.2014 తర్వాత తొలిసారి జరిగిన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ ఎన్నికల్లో నేషనల్ కాన్ఫరెన్స్‌- కాంగ్రెస్ కూటమి విజయం సాధించాయి. ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన మెజార్టీ వచ్చింది. ఈ క్రమంలోనే ఎన్‌సీ శాసనసభాపక్ష నేతగా ఉపాధ్యక్షుడు ఒమర్ అబ్దుల్లా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈనేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు పిలవాలంటూ ఎన్‌సీతోపాటు కాంగ్రెస్ నుంచి ఎల్‌జీకి విజ్ఞప్తులు వచ్చాయి. దీంతో ఈ రోజు కొత్త ప్రభుత్వ ఏర్పాటు, సీఎం ప్రమాణస్వీకారానికి లెఫ్టినెంట్ గవర్నర్ ఆహ్వానించడంతో ఈ కార్యక్రమం జరిగింది.**వెలుపలి నుంచే మద్దతు ఇస్తాం: కాంగ్రెస్...** "ప్రస్తుతానికి మేం జమ్మూకశ్మీర్‌లోని నూతన ప్రభుత్వంలో చేరడం లేదు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదా పునరుద్ధరించాలని కాంగ్రెస్ బలంగా డిమాండ్ చేసింది. ఆ హోదాను పునరుద్ధరిస్తామని ప్రధాని మోదీ ప్రచార సభల్లో పదేపదే చెప్పారు. కానీ ఇంతవరకు అది జరగలేదు. దాంతో మేం సంతోషంగా లేము. అందుకే ప్రస్తుతానికి మేం ప్రభుత్వంతో చేరడం లేదు. ఆ విషయంలో మా పోరాటాన్ని కొనసాగిస్తాం" అని జమ్మూకశ్మీర్ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ చీఫ్ తారిఖ్ హమీద్ కర్రా వెల్లడించారు. ఇదిలాఉంటే.. కాంగ్రెస్ మూడు మంత్రి పదవులు ఆశించినట్టుగా తెలుస్తోంది. అయితే ఎన్‌సీ మాత్రం ఒకటే ఇచ్చేందుకు ముందుకువచ్చిందని సమాచారం. దాంతో ప్రస్తుతానికి బయట నుంచే మద్దతు ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. మరోవైపు, తమ రెండు పార్టీల మధ్య అంతా బాగానే ఉందని ఒమర్ అబ్దుల్లా ఇప్పటికే వెల్లడించారు.

# హైదరాబాద్‌లో వర్షం.. పలుచోట్ల ట్రాఫిక్ జామ్



**తొలి అక్షరం/హైదరాబాద్: అక్టోబర్ 16 :** నగరంలోని పలు ప్రాంతాల్లో బుధవారం రాత్రి వర్షం కురిసింది. సికింద్రాబాద్, బోయిన్‌పల్లి, తిరుమలగిరి, అల్వాల్, ప్యారడైజ్, మారేడుపల్లి, చిలకలగూడ, కుత్బుల్లాపూర్, సూరారం, ఖైరతాబాద్, బహదూర్‌పల్లి, కొంపల్లి తదితర ప్రాంతాల్లో వర్షం కురిసింది.రహదారిపై వర్షపు నీరు చేరడంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు. లక్డీకాపూల్, పంజాగుట్ట ప్రాంతాల్లో ట్రాఫిక్ జామ్ అయింది.ఉమ్మడి నిజామాబాద్, ఖమ్మం, వరంగల్, నల్గొండ, మెదక్ జిల్లాల్లో గురువారం, శుక్రవారం తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఆయా జిల్లాల్లోని వర్ష ప్రభావిత ప్రాంతాలకు ఎల్లో అలర్ట్ జారీ చేసింది.

# దీపావళికి ముందే మిగిలిన వారికి రుణమాఫీ

(మొదటి పేజీ తరువాయి)

బత్తాయి మార్కెట్ యార్డులో ధాన్యం, పత్తి కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో రాష్ట్రంలోనే అత్యధికంగా ధాన్యం పండుతుందని, రైతులు ధాన్యాన్ని ఎండబెట్టి కొనుగోలు కేంద్రాలకు తీసుకువస్తే 24 గంటల్లో ధాన్యాన్ని కొనుగోలు చేసి డబ్బులు చెల్లించే ఏర్పాటు చేస్తామన్నారు.ఎస్-ఎల్‌బీసీ వద్ద గతంలో బత్తాయి పండ్ల కోసం నిర్మించిన షెడ్డులో కోల్డ్ స్టోరేజ్ ఏర్పాటు చేయాలని వ్యవసాయ శాఖ మంత్రితో విజ్ఞప్తి చేశారు. అనంతపూర్ తర్వాత నల్గొండ జిల్లాలోనే అత్యధికంగా బత్తాయి సాగు జరుగుతుందని, సుమారు 50,000 ఎకరాలలో బత్తాయి సాగు చేస్తారని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలలో భాగంగా నల్గొండ జిల్లాలో 375 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ఇప్పటి వరకే 152 కొనుగోలు కేంద్రాలు ప్రారంభిం చామన్నారు. ఈ వారం చివరి వరకు అన్ని కేంద్రాలు ప్రారంభిస్తామని, కొనుగోలు కేంద్రాలలో తేమ కొలిచే యంత్రాలు,తూకం యంత్రాలు, లారీలు, హమాలీల వంటి అన్ని సౌకర్యాలు ఏర్పాటు చేశామని తెలిపారు.తెలంగాణ రాష్ట్ర రైతులకు వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు రెండు శుభవార్త లు చెప్పారు. నిడమానూర్ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి లు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి జానారెడ్డి, ఎంపీ రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ క్రమంలో వ్యవసాయ శాఖమంత్రి తుమ్మల రైతు భరోసా, రూ.2లక్షల రుణమాఫీ గురించి ప్రస్తావించారు. దీపావళి పండుగ కంటే ముందే మిగిలిన 4లక్షల మంది రైతులకు రుణమాఫీ చేస్తామని తెలిపారు. త్వరలో రైతు భరోసా కూడా అందిస్తామని అన్నారు. పంటరుణం రూ.2 లక్షల కన్నా పైనున్న వారికి విడతల వారీగా డబ్బులు జమ చేస్తామని చెప్పారు.రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా ధాన్యం కొనుగోలు చేపడతామని.. రూ.500 బోనస్ కూడా ఇస్తున్నామని మంత్రి వివరించారు. రాష్ట్ర రైతాంగానికి అనుగుణమైన పరిపాలన అందిస్తున్నామని.. గత ప్రభుత్వ హయాంలో వ్యవస్థలు చిన్నాభిన్నమైయ్యాని మంత్రి తుమ్మల అన్నారు. నల్గొండ జిల్లాలో ఉన్న సాగునీటి ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేసి తీరుతామని తెలిపారు. కుందురు జానారెడ్డి1982 నుంచి రాజకీయాల్లో తన చేయి పట్టుకొని నడిపించారని మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు అన్నారు. తన రాజకీయ గురువు జానారెడ్డే అని ఆయన చెప్పారు. రాష్ట్ర రాజకీయాల్లోతనను నిలబెట్టింది జానారెడ్డి అని చెప్పుకొచ్చారు.12 శాఖల మంత్రిగా పని చేసిన జానా రెడ్డి తన్ను ప్రోత్సహించారని అన్నారు. జానారెడ్డి రాజకీయం అంటే నీతి నిజాయితీ నిబద్ధతతో ఉంటాయని మంత్రి తుమ్మల చెప్పారు.

## నూతన ఉపాధ్యాయులకు స్వాగతం

**- పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ఆధ్వర్యంలో...**



**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ,అక్టోబర్ 16:** మహబూబాబాద్ జిల్లాలో D.SC 2024 ద్వారా నియమితులై మరిపెడ మండలానికి విచ్చేసిన నూతన ఉపాధ్యాయులకు పిఆర్టీయూ మరిపెడ మండల శాఖ ఘనంగా స్వాగతం పలికినట్లు పిఆర్టీయూ మరిపెడ మండల అధ్యక్ష కార్యదర్శులు కీసర రమేష్ రెడ్డి లింగాల మహేష్ గౌడ్ తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నూతనంగా మరిపెడ మండలానికి సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు 19 మంది స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయులు 07 మంది నియమితులు కావడం జరిగిందని వారికి మరిపెడ మండల శాఖ పక్షాన హెల్ప్ డెస్కు ఏర్పాటు చేసి వారికి కావాల్సిన జాయినింగ్ పత్రాలు అందజేసినట్లు తెలిపారు.నూతన ఉపాధ్యాయులకు స్వాగతం పలికి వారికి పిఆర్టీయూ సభ్యత్వాన్ని అందజేయడం జరిగిందని అన్నారు పిఆర్టీయూ బాధ్యులు దోమల లింగయ్య,అబ్బూరి సునీల్ గండి కరుణాకర్ గుర్రం వెంకన్న గుగులోత్ వెంకన్న గుండ్ల వెంకన్న వెంకటయ్య మంగీలాల్ గుగులోత్ రవి హరి కేదారి విజయ్ పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం.....





**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 16:** స్థానిక తొర్రూర్ పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ స్కూల్లో 2009-10 బ్యాచ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో మొదటగా పూర్వ విద్యార్థులు తమ యొక్క గురువులను శాలువాలతో సత్కరించి వారి పాదాలకు నమస్కరించారు అనంతరం జరిగిన ఈ యొక్క కార్యక్రమంలో వారి వారి తీపి గుర్తులు గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు పలకరించుకున్నరు అనంతరం ఉపాధ్యాయులు విద్యార్థులు కలిసి సందడి చేశారు ఈ యొక్క కార్యక్రమంలో ఉపాధ్యాయులు కమలాకర్ సార్ లక్ష్మీనారాయణ సార్ ఆలీ సార్ మరియు విద్యార్థులు గారా అనిల్ రాజు అప్రోజు పాషాలు పాల్గొన్నారు.

## ఇద్దమ్మ కుటుంబానికి అండగా ఉంటాం..!!

**- బ్లాక్ కాంగ్రెస్ జిల్లాధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి..**

**తొలిఅక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 17:** అనారోగ్యంతో మృతిచెందిన అరెపల్లి ఇద్ధమ్మ కుటుంబీకులు అరెపల్లి శ్రీను,ఉపేందర్,పవన్ లకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదళ్ల యాదవ రెడ్డి అన్నారు.గురువారం మండలంలోని శ్రీరామగిరి గ్రామానికి చెందిన అరెపల్లి ఇద్ధమ్మ మృత దేహానికి నివాళులు అర్పించి వారి కుటుంబాన్నిఓదార్చారు.అనంతరం యాదవ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని ఎవరు అధైర్య పడకూడదన్నారు. కుటుంబాన్ని ఓదార్చిన వారిలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్ మాజీ జెడ్పీటీసీ హెచ్చు వెంకటేశ్వర్లు,గ్రామ పార్టీ అధ్యక్షులు బెల్లి నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకులు మద్దెల సమ్మయ్య, దోనికని శ్రీను, గంజి గోవర్ధన్, బి క్రిష్ణ, నర్సింగ్ అశోక్,గాజుల సంజీవ్, పగిడిపెల్లి రాములు,అంగోత్ లక్పతి,మదారి ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.



# ఇందిరమ్మ కమిటీ నియామకాలు సక్రమంగా జరుగాలి

**- బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు ఈదురు ఐలయ్య - మాజీ మంత్రి ఎర్రబెల్లి.దయాకర్ రావు ఆదేశాల మేరకు ఎంపీడీఓ వేణుమాధవ్ తహసీల్దార్ మహేందర్ గార్లకు వినతిపత్రం**





**తొలి అక్షరం/పెద్దవంగర, అక్టోబర్ 16:** పెద్దవంగర మండలం లోని తహసీల్దార్ ఎంపిడిఓ తెలియజేయునదిపెద్దవంగర మండలం లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జిఓ నెం 33 ద్వారా ఇందిరమ్మ కమిటీ లు అధికారికంగా గ్రామ సభల ద్వారా కావలిసినవి ఎక్కడో కూర్చొని నామమాత్రంగా చేస్తున్నారు అవి నియమానిబంధనలకు విరుద్ధంప్రజాస్వామ్య బద్దంగా అధికారులు గ్రామాలలో కి వచ్చి గ్రామ సభ ఏర్పాటు చేసి దాని ద్వారా వచ్చిన కమిటీ లు ప్రభుత్వం కు ప్రతిపదించాలి.అన్నారు అనధికారికంగా పార్టీల తరపున ఏకపక్షముగా వచ్చినవి ప్రభుత్వం కు ప్రతిపదినాలు పంపించవద్దు అని కోరుకొంటున్నాము మీరు అట్లా చట్ట విరుద్దంగా చేసినట్లు ఐతే ప్రజాల మద్దతు ఉండదు, నిరసన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుంది అన్నారు అని తహసీల్దార్ ఎంపిడిఓ గారికి వినతి పత్రం ఇచ్చిన పెద్దవంగర మండల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఈదురు.ఐలయ్య అన్నారు ఈ కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ వెనుకదాసుల. రామచంద్రయ్య శర్మ.మండల బిఆర్ఎస్ నాయకులు శ్రీరాం.సుధీర్.మాజీ సర్పంచ్లు దుంపల.జమున-సమ్మయ్య. గూగులోతు.పటేల్ నాయక్. ధరవతు రాజేందర్.నూనవత్ లక్ష్మీ-బాలు నాయక్.విశ్వనాధుల జ్ఞానేశ్వర చారి.దంతాలపల్లి సాయిలు.జాటోతుచిలకమ్మ. హేమని.మండల పార్టీ ఉపాధ్యక్షుడు కనుకుంట్ల వెంకన్న.తొర్రూరు పాల కేంద్రం చైర్మన్ రాసాల సమ్మయ్య.గ్రామ పార్టీ అధ్యక్షులు రెడ్డబోయిన గంగాధర్. కేశబోయిన కుమారస్వామి. బానోతు శ్రీనివాస్.ప్యాక్స్ డైరెక్టర్ అనపురం రవి.గ్రామ కార్యదర్శులు శివరాత్రి సోమనర్సయ్య. ధరావతు అంజి.జటోతు సీతారాం. రాంపాక నారాయణ. మాజీ ఉపసర్పంచ్లు మొర్రిగాడుదుల శ్రీనివాస్. శ్రీరాం రాము. మండల ఎస్సి సెల్ అధ్యక్షులు చిలుక భిక్షపతి.గ్రామ యూత్ అధ్యక్షులు దేశెట్టి మహేష్. యూత్ ప్రధానకార్యదర్శి కూతురు అనుదీప్. యూత్ నాయకులు గిరిగాని రవి. జటోతు శంకర్.నిమ్మల కార్తీక్. పస్తుల వెంకటయ్య.శివరాత్రి పల్ల వెంకన్నలు పాల్గొన్నారు.

## ఘనంగా అవిభక్త కవలలు వీణా వాణిల జన్మదిన వేడుకలు

**- గ్రామ అభివృద్ధి కమిటీ వీడిసి అధ్యక్షులు జెట్టి ఆజాద్ చంద్రశేఖర్**



**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్16:** మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామ కాపురస్తుడైన మారగని మురళి నాగలక్ష్మి,కుమార్తెలు అయిన అవిభక్త కవలలు వీణా వాణిల జన్మదినం సందర్భంగా తమ సొంత గ్రామం అయిన బీరిశెట్టిగూడెంలో అభివృద్ధి కమిటీ వీడిసీ అధ్యక్షులు జెట్టి ఆజాద్ చెంద్రశేఖర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులతో కలిసి వారి పుట్టినరోజు వేడుకలు వారి తల్లి తండ్రుల సమక్షంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి అతిథులుగా మండల తహసిల్దార్ చంద్ర రాజేశ్వర్ రావు హాజరై అవిభక్త కవలలు వీణా వాణీలకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్న విడిసి అధ్యక్షులు జడ్పీ ఆజాద్ చంద్ర శేఖర్ ను పిల్లలను అనుక్షణం కంటికి రెప్పలా కాపాడుతున్న వాళ్ళ సంరక్షణ పోషకులను, ప్రధానోపాధ్యాయులను వీణవానిలా తల్లిదండ్రులను తహసిల్దార్ శాలువలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీఓ అప్సర్ పాషా, మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ నజిముద్దీన్, స్థానిక కార్యదర్శి వేముల మల్లికార్జున్, ప్రధానోపాధ్యాయులు రామాచారీ,ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, పాల్గొన్నారు.

## నర్సంపేటలో మహనీయుడు జ్యోతిబాపూలేకు ఘనంగా పుష్పాభిషేకం

**- బీసీ సంఘం జిల్లా నాయకులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్**



**తొలి అక్షరం/నర్సంపేట, అక్టోబర్16:** తెలంగాణ రాష్ట్రంలో సమగ్ర కులగణన ప్రక్రియను ప్రారంభించాలని జీవో నెంబర్ 18ని విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి అనుగుణంగా బిసి సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ ఇచ్చిన పిలుపుమేరకు బుధవారం రోజున నర్సంపేట పట్టణంలో నీ జ్యోతిబాపూలే ప్రాంగణము వద్ద వరంగల్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ మరియు నర్సంపేట నియోజకవర్గ ఇన్చార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా పూలతో పుష్పాభిషేకం చేశారు. అనంతరం డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత ఎన్నికల ప్రచారంలో భాగంగా కామారెడ్డి సభలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ మేము అధికారంలోకి వస్తే సమగ్ర కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తానని హామీ ఇవ్వడంతో తెలంగాణలో బీసీలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం జరిగిందని డ్యాగల శ్రీనివాస్ అన్నారు. దానికి అనుగుణంగానే జీవో నెంబర్ 26 ను తీసుకొచ్చి సమగ్ర కులగనన చేపట్టడానికి 150 కోట్ల బడ్జెట్ ను కూడా విడుదల చేసి తొమ్మిది నెలలు గడుస్తున్న కులగణన పట్ల ఎటువంటి చర్యలు చేపట్టకపోవడంతో జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ బీసీ మిలియన్ మార్చ్ కు పిలుపునిచ్చి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావడంతో రాష్ట్ర ప్రభుత్వం పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ తో చర్చలు జరిపించి అతి త్వరలో సమగ్ర కులగణన చేపడతామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ ముఖ్యమంత్రి కుల గణనకు అనుగుణంగా జీవో నెంబర్ 18ని విడుదల చేస్తూ కమిటీని ఏర్పాటు చేయడంతో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు రాష్ట్రవ్యాప్తంగా ఇచ్చిన పిలుపుమేరకు నర్సంపేట పట్టణంలో పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి పూలు పూలమాలు వేసి ఘనంగా పుష్పాభిషేకం చేసుకోవడం జరిగిందని తెలిపారు.జిల్లా నాయకులు నందగిరి రజనీకాంత్, గాదెగొని బిక్షపతి గౌడ్, పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యాం కుమార్ యాదవ్, గట్టు ఆనంద్ కుమార్, పట్టణ కార్యదర్శి ఓడపల్లి రమేష్, మండల నాయకులు కందికొండ కుమార్,షేర్ల శ్రీనివాస్,బండి కొమురయ్య, గంద్రాతి శ్రీనివాస్, సామల సత్యం,దీకొండ హేమసుందర్,శీరంశెట్టి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత చేప పిల్లల పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్



**తొలి అక్షరం న్యూస్/చెన్నారావుపేట, అక్టోబర్ 16:** చెన్నారావుపేట లో ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మార్కెట్ చైర్మన్ చెన్నారావుపేట మండలం కోపాకుల చెరువులో వంద శాతం రాయితీతో ఉచిత చేప పిల్లల కార్యక్రమాన్ని ప్రారంభించిన నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాల్వాయి శ్రీనివాస్ ఈ సందర్భంగా ముదిరాజ్ సోదరులు ప్రజా ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మరియు మత్స్యశాఖ అధికారులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా వీణ వానిల పుట్టిన రోజు వేడుకలు

**- ప్రభుత్వమే బాధ్యత తీసుకుంటుంది**

**- చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డా. పరికిపండ్ల అశోక్**



**తొలి అక్షరం/దంతాలపల్లి, అక్టోబర్ 16:** దంతాలపల్లి మండలం బీరుశెట్టి గూడానికి చెందిన అవిభక్త కవలలు వీణా వాణి ల 22 వ జన్మదిన వేడుకలు స్వగ్రామంలో జరిగాయి. జిల్లా యంత్రాంగం నుండి పాల్గొన్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ వీణవానిల భవిష్యత్తు ప్రభుత్వమే చూసుకుంటుందని, ప్రత్యేక అవసరాలు గల పిల్లల బాగోగులను ప్రభుత్వాలే భరిస్తాయని తెలిపారు. బుధవారం నాడు వీణా వాణిల పుట్టినరోజు వేడుకలకు సిడిపిఓ ఎల్లమ్మ మరియు చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ వీరన్న తో కలిసి పాల్గొన్నారు. అనంతరం కుటుంబ సభ్యులు మరియు గ్రామస్తుల సమక్షంలో పుట్టినరోజు వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో హైదరాబాదుకు చెందిన స్టేట్ హెూం ఇన్చార్జి, వీణావానీల తల్లిదండ్రులు మురళి నాగలక్ష్మి లు, కుటుంబ సభ్యులు అంగన్వాడి ఆశ వర్కర్లు లతో పాటు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## గ్రామసభలు నిర్వహించి ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేయాలి

**- ఎంపీడీవోకి వినతి పత్రం అందజేసిన బిఆర్ఎస్ నాయకులు**



**తొలి అక్షరం/తోరూర్ రూరల్, అక్టోబర్ 16:** తొర్రూర్ మండలంలో ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలను వేసేటప్పుడు ఆ గ్రామ వాసులతో గ్రామసభ నిర్వహించి కమిటీలను రిజర్వేషన్ ప్రకారం ఏర్పాటు చేసి కలెక్టర్లకు పంపించాలని తొర్రూర్ మండల భారత రాష్ట్ర సమితి ఈరోజు తొర్రూర్ ఎంపీడీవో గారిని కలిసి వినతి పత్రం అందజేయడం జరిగిందిఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు పసుమర్తి సీతారాములు, మాజీ ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య ,మండల పార్టీ ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, మాజీ మండల ప్రజా పరిషత్ కోఆప్షన్ సభ్యుడు అంకుష్,సీనియర్ నాయకులు తమ్మెర వీరభద్రరావు,లెగల వెంకట్ రెడ్డి,మాచర్ల (మయూరి)వెంకన్న ,మాజీ ఎంపీటీసీ ధర్మారపు కిరణ్,మండల నాయకులు పెద్ద బోయిన రామ్మూర్తి ,చెట్టుపల్లి సోమయ్య కొండ వెంకన్న బుర్రి మురళి బోలగాని వెంకన్న రాష్ట్ర విద్యార్థి నాయకుడు రాజ్ కుమార్,ధర్మారపు శీను తదితరులు పాల్గొన్నారు.

## విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి

**- ఎస్సై చిర్ర రమేష్ బాబు**

**- సిఎం కప్ 2024 టార్చ్ ర్యాలికి ఘన స్వాగతం**

**తొలి అక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 16:** విద్యతో పాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలని ఎస్సై రమేష్ బాబు సూచించారు.గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపి యన్లను తీర్చిదిద్దాలని లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ మండల కేంద్రానికి చేరుకోగా, ఘన స్వాగతం పలికి ఎస్సై రమేష్ బాబు జ్యోతిని వెలిగించి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత,యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ దోహదపడు తుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకురాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్,కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు. మండల కేంద్రంలోని వివిధ పాఠశాలలు,జూనియర్ కళాశాల విద్యార్థులు,మండల వ్యాయమ ఉపాధ్యాయులు స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు,



# బండి కొనివ్వలేదని యువకుడు క్షణికావేశానికి లోనై పురుగుల మందు తాగి మృతి

### - యువకుడు కడబోయిన కుమార్(24)



**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 16:** ఆత్మహత్యకు పాల్పడే చికిత్స పొందుతూ యువకుడు మృతి చెందిన ఘటన మండల కేంద్రంలో చోటు చేసుకుంది.కేసముద్రం ఎస్సై మురళీధర్ రాజు కథనం ప్రకారం.. ఇనుగుర్తి కి చెందిన కడబోయిన కుమార్(24) చదువు మానివేసి ఇంట్లో ఖాళీగా ఉంటున్నాడు. బైక్ కొనివ్వాలని తన తండ్రి శ్రీనును అడిగాడు. తర్వాత కొనిస్తానులే అని చెప్పడంతో కుమార్ క్షణికావేశానికి లోనై ఈనెల 14న ఊరి చివర చెరువు దగ్గరకు వెళ్లి పురుగుల మందు తాగాడు.అనంతరం తన సోదరునికి సమాచారం అందించాడు. దీంతో కుటుంబ సభ్యులు ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ బుధవారం కుమార్ మృతి చెందాడు.ఈ మేరకు మృతుని తండ్రి శ్రీను ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు.

# తాళ్ల పూస పెల్లి రైల్వే స్టేషన్‌లో సింగరేణి, పుష్పుల్ ప్యాసింజర్‌ను ఆపాలి

### - తాళ్ల పూస పెల్లి రైల్వే స్టేషన్ మాస్టర్‌కు వినతి పత్రం



**తొలి అక్షరం/కేసముద్రం,అక్టోబర్ 16:** కేసముద్రం మండలం తాళ్లపూస పల్లి రైల్వే స్టేషన్ లొ పలు రకాల ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని సిపిఎం పార్టీ గోడిశాల వెంకన్న ఆధ్వర్యంలో తాళ్లపూస పెల్లి స్టేషన్ మాస్టర్ కు వినతిపత్రం అందజేసినారు. ఈ కార్యక్రమంలో గోడిశాల వెంకన్న మాట్లాడుతూ గత కరోనా సమయంలో రైలను నిలుపుదల చేసి తాళ్ల పూస పెల్లి రైల్వేస్టేషన్లో ప్యాసింజర్ నిలుపుదల చేయకపోవడం పట్ల ప్రజలు అనేక అవస్థలు పడుతున్నారని తలపూసపెల్లి రైల్వే స్టేషన్ కు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రయాణికులు విద్యార్థులు వరంగల్ మహబూబాబాద్, ఖమ్మం, హైదరాబాద్, విజవాడ ,కు రోజువారీగా ప్రయాణిస్తారని తెలిపినారు. తక్షణమే గతంలో హాల్టింగు ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేయాలని కోరినారు.ఈ ప్రాంత ప్రజా ప్రతినిధులైన ఎంపీ బలరాం నాయక్ గారు, ఎమ్మెల్యే బానోతు మురళి నాయక్ గారు, ప్రత్యేక దృష్టి పెట్టి ప్యాసింజర్ రైళ్లను నిలుపుదల చేసే విధంగా కృషి చేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి మాద శ్రీనివాస్ గౌడ్ తులసి మొగ్గ రాజశేఖర్ మండల బిక్షపతి పొన్నాల ఉపేందర్ తులసి మొగ్గ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# బీసీ నాయకుడు టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న పై అక్రమ కేసులు పెట్టి జైలుకు పంపడం హేయమైన చర్య

### - అధికార పార్టీ తాటాకు చప్పులకు భయపడేది లేదు - అధికార ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీ నాయకులపై అక్రమ కేసులు పెట్టి పై శా చిక ఆనందం పొందుతుంది - అధికార పార్టీ నాయకుల అండదండలతో ప్రభుత్వ అధికారులు పనిచేస్తే తగిన మూల్యం చెల్లించుకుంటారు - ఇప్పటికిప్పుడు ఎన్నికలు పెడితే టిఆర్ఎస్ కే పట్టం - ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాత మధుసూదన్



**తొలి అక్షరం/తిరుమలాయపాలెం/అక్టోబర్ 16:** తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లి గ్రామంలో బుధవారం టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఇంట్లో జరిగిన టిఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ పాల్గొన్నారు ఈ సందర్భంగా తాత మధుసూద న్ మాట్లాడుతూ మా కార్యకర్తలను అక్రమ కేసులు పెట్టి జైల పాలు చేసి మమ్ముల ను అప్రతిష్ట పాలు చేస్తున్న అధికార పార్టీ నాయకులకు మా కార్యకర్తలను మా నాయకులను అణిచివేయాలని చూస్తే ఎవరు భయపడేది లేదని ఎవరు భయపడవద్దని ఉద్యమాలకు పురటి గడ్డ తిరుమలాయపాలెం మండలమని ఇలాంటి తాటాకు చప్పులకు భయపెడితే లేదని పోలీసులు కేసులు కొత్త కాదు జైలు గోడలు కొత్త కాదు మమ్మల్ని అనగా తొక్కాలని చూస్తే అంతకంతకు వాళ్లే దిగజారి పోతారని పార్టీ క్యాడర్ని అప్రతిష్టపాలు చేయాలని అధికారపక్ష వారు చూస్తున్నారని కార్యకర్తలు ఎవరు కూడా మనోధైర్యం చెడకూడదని ఎవరు నిరాశకు లోను కాకూడదని కమ్యూనిస్టు భావాలు కలిగిన వీరన్న మా ఉద్యమ పార్టీలో చేరి అతని ఎదుగుదలను ఓర్వలేని కొంతమంది దుర్మార్గులు అక్రమ కేసులు పెట్టి వేధించడం సరైనది కాదని భాష బోయిన వీరన్న ప్రజా సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తు మా కార్యకర్తలను కంటికి రెప్పల కాపాడుకుంటున్నామని మా కార్యకర్తల జోలికి వస్తే చూస్తూ ఊరుకునేది లేదని పార్టీని కార్యకర్తలను అనగా తొక్కాలని ప్రయత్నాన్ని మానుకోవాలని మేము 10 సంవత్సరాలు టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉండి పలు అభివృద్ధి పథకాలు సంక్షేమ ఫలాలు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రానికి అందించినామని మీకు ఇప్పుడు ఒక అవకాశం వచ్చిందని దానిని వినియోగించుకుని ప్రజలకు మంచి సేవ చేస్తారని ప్రజలు కట్టారని మీరు ప్రజా దుర్వినియోగం చేస్తున్నారని మా కార్యకర్తలపై క్రమ కేసులు బనాయిస్తూ కార్యకర్తలు నిరాశపర్చ ప్రయత్నం చేస్తున్నారని ఇకనైనా ఇలాంటి తప్పుడు ఆరోపణలు మానుకొని ప్రజాసేవకే అంకితం అవ్వాలని లేదంటే ప్రజలు మీకు ఏ విధమైన తీర్పులిచ్చే ప్రభుత్వానికి మీకు పట్టం కట్టారు అదేవిధంగా మిమ్మల్ని పెట్టే రోజు దగ్గరలో వస్తుందని ఈ సందర్భంగా తాతా మధు మాట్లాడడానికి మీ మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది నెలలు అవుతుందని ఈ 10 నెలల్లో మీరు ఇచ్చిన హామీలు ఎన్ని నెరవేర్చారో మీరే చెప్పాలని ప్రజలు అన్ని గమనిస్తున్నారని మీకు ఏ రకమైన బుద్ధి చెప్పాలో ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఆయన అన్నారు జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ లింగాల కమల్ రాజ్ జిల్లా లీగల్ సెల్ అధ్యక్షులు తిరుమల రావు గ్రానైట్ అసోసియేషన్ అధ్యక్షులు ఉప్పల రమణ టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బాషా బోయిన వీరన్న కోపరేటివ్ సెంట్రల్ బ్యాంక్ డైరెక్టర్ చావా వేణుగోపాలకృష్ణ సొసైటీ వైస్ చైర్మన్ చామకూరి రాజు మాజీ సర్పంచులు కొండ బాల వెంకటేశ్వర్లు తాత రవీందర్ పరికపల్లి చంద్రశేఖర్ బోడ మంచ నాయక్ భాష బోయిన శైలజ తమ్మిర వెంకటరెడ్డి దివ్వెల శ్రీనివాస్ పోట్ల జగదీష్ అన్నెపర్తి ఉప్పయ్య లపంగి రాములు పోట్ల రామచంద్రయ్య మట్ట వెంకటయ్య అన్నెపర్తి దర్గయ్య గాదరి బాబు నవీన్ యాకయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన జర్నలిస్టుకు ఇండ్ల స్థలాలు

### - దీపావళి నాటికి సానుకూల నిర్ణయం - ప్రెస్ అకాడమీ చైర్మన్ సమక్షంలో ఎమ్మెల్యేలు, జర్నలిస్టు సంఘాలు, సొసైటీల సమావేశం - కేసముద్రంలో హర్షం వ్యక్తం చేసిన జర్నలిస్టులు



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్ 16:** జర్నలిస్టులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఇండ్ల స్థలాల సమస్య కొలిక్కి వచ్చింది, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూలంగా స్పందించడంతో బుధవారం హైదరాబాద్ లోని బీఆర్ కే భవన్ లోని మీడియా అకాడమీ కార్యాలయంలో చైర్మన్ కె. శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మీడియా అకాడమీ చైర్మన్ కె శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గ్రేటర్ వరంగల్ పరిధిలో పని చేస్తున్న అర్హులైన జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు సీఎం, రెవెన్యూ శాఖమంత్రి సానుకూలమైన స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారని అన్నారు. గతంలో సొసైటీలకు కేటాయించిన స్థలాలతో పాటు మరికొంత స్థలాన్ని సేకరించి అర్హులైన జర్నలిస్టులకు అందరికీ నివేశన స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని చెప్పారు. సొసైటీల బాధ్యులు, యూనియన్ ల నాయకులు కలిసి కట్టుగా అర్హులైన జర్నలిస్టుల జాబితాను రూపొందించి అందజేయాలని సూచించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు ఇచ్చేందుకు ఎమ్మెల్యేలు నాయిని, కేఆర్ నాగరాజు చూపుతున్న చొరవ అభినందనీయమని అన్నారు. అన్నీ కలిసి వస్తే దీపావళి పండుగ నాటికి జర్నలిస్టుల ఇండ్ల స్థలాలపై సానుకూల నిర్ణయం వెలువడగలదని, వివిధ యూనియన్ ల నాయకులు, సొసైటీల బాధ్యులు, సిక్స్ మెన్ కమిటీ సమన్వయంతో పని చేసి ప్రభుత్వానికి సహకరించాలని సూచించారు. అలాగే జర్నలిస్టుల ఇండ్ల స్థలాల కోసం అదనపు భూమి కోసం ముఖ్యమంత్రి, రెవెన్యూ శాఖమంత్రి దృష్టికి తీసుకెళ్లి భూమిని కేటాయించేందుకు కృషి చేస్తామని చెప్పడం అభినందనీయమని అన్నారు. కాగా కేసముద్రంలోని జర్నలిస్టులు హర్షం వెలిబుచ్చారు,వివిధ యూనియన్ ల, హౌసింగ్ సొసైటీల, సిక్స్ మెన్ కమిటీ బాధ్యులు వల్లాల వెంకట రమణ, సీహెచ్ సుధాకర్, బీఆర్ లెనిన్, పిన్నా శివకుమార్, బొక్క దయాసాగర్, గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, మస్కపురి సుధాకర్, బొల్లారపు సదయ్య, కక్కెర్ల అనిల్ కుమార్, ఎం. రాజేంద్ర ప్రసాద్, సోమ నర్సయ్య, పి. వేణు మాదవ్, పివి. మదన్ మోహన్, దుర్గా ప్రసాద్, కొండం రవీందర్ రెడ్డి, ఎస్. భాస్కర్ రావు, ఎం. రవీందర్ రావు, వసంత్, వహీద్ గుల్షన్ తదితరులు పాల్గొన్నారు.

# నేరుగా బియ్యాన్ని పాఠశాలలకు సరఫరా చెయ్యాలి..

### - టిపిటిఎఫ్ మండల అధ్యక్షులు యాకయ్య .. - తహశీల్దార్‌కు వినతి..



**తొలి ఆక్షరం/నెల్లికుదురు,అక్టోబర్ 17:** మధ్యాహ్న భోజనంకు సరఫరా చేసే బియ్యంను నేరుగా పాఠశాలలకు అందజేయాలని టి పి టిఎఫ్ మండల శాఖ అధ్యక్షులు యాకయ్య ఆధ్వర్యంలో తాసిల్దార్ కోడి చింతల రాజుకు వినతి పత్రం అందజేశారు. అనంతరం మండల అధ్యక్షులు యాకయ్య మాట్లాడుతూ,మధ్యాహ్న భోజన బియ్యం ను పాఠశాల కేంద్రం వద్దకు సరఫరా చేయాలని, నెల్లికుదురు మండలంలోని కొన్ని ప్రభుత్వ పాఠశాలలకు తొర్రూరు, కేసముద్రం ఎంఎల్ఎస్ కేంద్రం నుండి నేరుగా పాఠశాల కేంద్రాలకు మధ్యాహ్న భోజనం బియ్యం సరఫరా అవుతున్నాయి. కాగా మహబూబాబాద్ ఏం ఎల్ ఎస్ కేంద్రం నుండి ఆలేరు కాంప్లెక్స్ లోని నరసింహులగూడెం, జెడ్ పి హెచ్ ఎస్ ఆలేరు, పిఎస్ ఆలేరు, యుపిఎస్ వావిలాల, మునిగిల వీడు కాంప్లెక్స్ లోని శ్రీరామగిరి తదితరపాఠశాలలకు సరఫరా చేస్తున్నారు.కానీ తొర్రూరు ఎంఎల్ఎస్ కేంద్రం నుండి విడుదల అవుతున్న బియ్యం పాఠశాల కేంద్రాలకు కాకుండా ఎం ఎల్ ఎస్ కేంద్రం వద్దకు వెళ్లి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు కానీ లేదా ప్రత్యేక వాహనాన్ని సమకూర్చుకొని పాఠశాల కేంద్రానికి తరలించవలసిన పరిస్థితి ఏర్పడుతుంది.ఇందులో బియ్యంను నేరుగా సరఫరా చేయడం లో ఆంతర్యం ఏమిటో అధికారులే తేల్చాలని అన్నారు.దీని వల్ల పాఠశాలలోని విద్యార్థుల బోధనకు ఆటంకం కలగడమే కాకుండా ప్రధానోపాధ్యాయులు ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసుకోవడం వల్ల వారిపై ఆర్థిక భారం పడుతుందన్నారు.కావున ఇట్టి విషయాన్ని అదిగమించుటకు మహబూబాబాద్ ఎం ఎల్ ఎస్ కేంద్రము నుండి మార్చడం గాని లేదా అదే కేంద్రం నుండి నేరుగా పాఠశాల కేంద్రాలకు బియ్యం సరఫరా అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. మండల ప్రధాన కార్యదర్శి సంగ శ్రీనివాస్, సంపత్ రెడ్డి, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చావా శివరామకృష్ణ జన్మదిన వేడుకలు

### - సోషల్ మీడియాలో చావా శివరామకృష్ణ ట్రెండ్






**తొలి అక్షరం/తిరుమలాయపాలెం, అక్టోబర్ 16:** ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ :చావా శివరామకృష్ణ పుట్టిన రోజు వేడుకలను ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. ఊరూవాడా కేకులు కట్ చేసి తమ యువనేతకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ సామాజిక మాధ్యమాలలో పోస్టులతో హోరెత్తిస్తున్నారు. దీంతో 'హ్యాపీబర్త్? డే ప్యూర్ లీడర్ "హ్యాష్ ట్యాగ్ ట్రెండింగ్ అవుతోంది. పుట్టినరోజు వేడుకలనుహాజరు అయిన చావా శివరామకృష్ణ తిరుమలాయపాలెం బస్టాండ్ సెంటర్ లొ కేక్ కట్ చేసి అభిమానులతో జన్మదిన వేడుకలను జరుపుకున్నారు అనంతరం ఎర్రగడ్డ గ్రామంలో నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో చావా శివరామకృష్ణ పాల్గొని ఆయన అభిమానుల మధ్య కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు చావా శివరామకృష్ణ చిత్రపటంతో ర్యాలీ చేశారు. జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో ఆలయంలో పార్టీ నేతలు శివరామకృష్ణ పేరుతో పేరుతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. యువత ఆధ్వర్యంలో భారీ ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించారు.ఈ వేడుకల్లో పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొని, కేక్ కట్ చేసి పంచిపెట్టారు చావ శివరామకృష్ణ ఆయురారోగ్యాలతో ఉండాలని మత పెద్దలు సర్వమత ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ బోడ మంగీలాల్ మద్దులపల్లి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ వనవాసం నరేందర్ రెడ్డి నాయక్ ,మాజీ ఎంపీటీసీ గుగ్గిల అంబేద్కర్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మిరియాల విక్రం రెడ్డి, పోట్ల కిరణ్. మాజీ కోఆప్షన్ సభ్యులు షేక్ సైపుద్దీన్ సిరి గద్దె ఉపేందర్ బత్తుల రవికుమార్ మేకల సైదులు ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ , శివరామకృష్ణ యువసేన సభ్యులు దూది మెట్ల వెంకట్ యాదవ్, రావూరి యాకూబ్ రావు దొడ్డ గురవయ్య గుగులోత్ సురేష్ నాయక్ సోమనబోయిన మహేష్ బెల్లం రమేష్, బెల్లం రాము పోలేపొంగు, నరసింహారావు, కుమ్మరి కుంట్ల నాగరాజు. షేక్ డాన్ జడల రమేష్ షేక్ సైదా అభిమానులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు నివారణ టీకాలు షురూ..




**తొలి అక్షరం/ఇనుగుర్తి, అక్టోబర్ 16:** పశువులకు ఉచిత టీకాల కార్యక్రమం మండలంలోని అయ్యగారి పల్లి లో పశువైద్యాధికారి రవీందర్ బుధవారం షురూ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..ఉచిత టీకాలను రైతులందరూ తమ తమ పశువులకు వేయించుకొని సద్వినియోగం చేసుకోవాలన్నారు. 96 పశువులకు టీకాలు వేసినట్లు చెప్పారు. నేడు వీరారెడ్డిపల్లిలో పశువులకు టీకాలు వేయనున్నట్లు తెలిపారు.

# ఎమ్మెల్యే మురళి నాయక్‌ను భరత్ చంద్రారెడ్డిలను సన్మానించిన కొండ సురేష్



**తొలి అక్షరం/కేసముద్రం, అక్టోబర్16:** కేసముద్రం మండలంలోనిదన్నసరి గ్రామంలో పర్యటించిన మహబూబాద్ శాసనసభ్యులు డాక్టర్ మురళి నాయక్ మరియు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ రెడ్డి లను గ్రామ పార్టీ అధ్యక్షుడు కొండ సురేష్ రుద్రమదేవి ,దంపతులు శాలువాతో సన్మానించారు మహబూబాద్ జిల్లా అభివృద్ధిలో పదం లో దూసుకుపోతున్న ప్రజా నాయకుడు డాక్టర్ మురళి నాయక్ అని కొండ సురేష్ అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# జోనల్ క్రీడ ఉత్సవాల్లో ఓవరాల్ ఛాంపియన్గా నిలిచిన తిరుమలాయపాలెం మండలం




**తొలి అక్షరం/తిరుమలాయపాలెం అక్టోబర్ 16:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జోనల్ గేమ్స్ లో భాగంగా ఇటీవల కూసుమంచి–ముదిగొండ జోన్ లో నిర్వహించినటువంటి జోనల్ క్రీడోత్సవాలలో తిరుమల పాలెం మండలం ఓవరాల్ ఛాంపియన్గా నిలిచింది తిరుమలాయపాలెం జట్టు అండర్ 17 సీనియర్ బాలుర కబడ్డీలో విజేతగా నిలిచి మొదటి బహుమతి గెలుచుకున్నది అదేవిధంగా సీనియర్ బాలుర ఖో ఖో లో ద్వితీయ బహుమతిసీనియర్ జూనియర్ బాలికల విభాగాలలో వాలీబాల్ లో తిరుగులేని విజేతగా తిరుమలాయపాలెం జట్టు నిలిచి అందరి ప్రశంసలు అందుకున్నది.అండర్ 14 జూనియర్ బాలుర విభాగంలో ఖో ఖోలో సైతం విజేతగా నిలిచి ఓవరాల్ ఛాంపియన్గా తిరుమలాయపాలెం జట్టు ఆవిర్భవించింది.అదేవిధంగా జోనల్ నుంచి జిల్లా స్థాయి ఖో ఖో లో సైతం రన్నరప్ గా నిలిచి తిరుమలాయపాలెం మండల జట్టు అందర్నీ ఆకట్టుకున్నది.ఈ సందర్భంగా తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించినటువంటి ఒక కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ వారి జోనల్ క్రీడోత్సవాలలో ఓవరాల్ ఛాంపియన్గా నిలిచిన తిరుమలాయపాలెం మండల క్రీడాకారులను, వారికి వివిధ క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చిన వ్యాయామ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు – గంగా ప్రసాద్, సైదులు, పాపారావు, సుజాత, కవిత, రాజేశ్వరి, అలివేలు, చంద్రకళ, గారలను మండల విద్యాశాఖ అధికారి శ్రీనివాసరావు మరియు మండల క్రీడోత్సవాల కన్వీనర్ విజయకుమారి తిరుమలాయపాలెం గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సీతారామరెడ్డి, జాతీయస్థాయిలో ఉత్తమ ఉపాద్యాయ అవార్డ్ గ్రహీత పెసర ప్రభాకర్ రెడ్డిలు అభినందించారు.



# కబడ్డీ, క్రికెట్ టోర్నమెంట్ ఉత్సవాలు




### - జిల్లా కాంగ్రెస్ యువజన నాయకుడు జరుపుల విజయ్ నాయక్ ఆధ్వర్యంలో...


**తొలి అక్షరం/డోర్నకల్/మరిపెడ, అక్టోబర్ 16:** ఆహ్లాదంగా... ఆనందంగా... ఉత్కాంఠంగా ముగిసిన ఉమ్మడి వీరారం పంచాయతీ క్రికెట్ మరియు కబ్బడి టోర్నమెంట్ ఉమ్మడి వీరారం గ్రామపంచాయతీలో గత మూడు రోజులపాటు కోలాహలంగా ఎంతో ఉత్సాహంగా సాగిన ఉమ్మడి వీరారం క్రికెట్ లీగ్ అందరి సహకారంతో మంగళవారం రోజు ముగిసింది విజయదశమిని పురస్కరించుకొని దాతల సహకారంతో యువకుల కేరింతలతో గ్రామాల్లోని చిన్న పెద్ద అంతా కలిసి సంయుక్తంగా ఈ టోర్నని విజయవంతం చేశారు. గెలుపు పొందిన క్రీడాకారులకు బహుమతులు పొందగా ఓడిన జట్లు క్రీడా స్ఫూర్తిని చాటాయి. పండగ అంటేనే గ్రామాల్లో ఎంతో సందడిగా ఉంటుంది ప్రతి ఇంట్లో దూర ప్రాంతాల నుండి వచ్చిన కూతుర్లు, కొడుకులు అంతా కలిసి ఒకటిగా చేరి సరదాగా పండుగ జరుపుకుంటారు. అలాంటి తరుణంలో ఒక పిలుపు మేరకే క్రికెట్ నిర్వహిస్తున్నామని చెప్పంగానే వచ్చిన గ్రామ ప్రజలు,యువకులు అంతా హాజరై టోర్నీలో భాగస్వామ్యం ఈ అయినందుకు సంతోషించాము. ప్రతి ఏటా ఈ క్రీడా స్ఫూర్తి గ్రామ యువత ఐక్యత తీసుకోని అదేవిధంగా కొనసాగాలని ఇంతటి టోర్నీ విజయానికి యువకులందరికి స్పాన్సర్ గా నిలిచిన జరుపుల విజయ్ నాయక్, అజ్మీర భవసింగ్, బానోతు సురేష్, గుగులోతూ సోమ వారికిప్రత్యేక అభినందనలు తెలియజేశారు. అదేవిధంగా టోర్నీ అనగానే యువతలో స్పోర్ట్స్ స్పిరిట్ నింపేందుకు నగదు బహుమతులు స్పాన్సర్ చేసిన వారికి కృతజ్ఞతలు తెలుపుతున్నాము. ఆటపాటలు అనగానే గెలుపు ఓటములు సహజం కానీ ప్రతి ఒక్క యువకులు ఉత్సాహంతో ఆట కొనసాగించి ముగించిన ఉమ్మడి వీరారం గ్రామపంచాయతీ యువకులకు మా ప్రత్యేక ధన్యవాదములు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు బానోత్ మహేష్, భూక్య మంగిలాల్ గూగులోతూ నరసింహ, బాణోత్ ప్రసాద్ ,గూగులోత్ కళ్యాణ్,చరణ్, మదు, నవీన్,ఉదయ్,సాయి కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# మీరా సంగీతోత్సవం పండిట్ గుమ్మడి జనార్ధన్

### - అమృతోత్సవంనీ విజయవంతం చేయండి
### - అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్16:** ఈ నెల 20న జరుగు మీరా సంగీతోత్సవం,పండిట్ గుమ్మడి జనార్దన్ అమృతోత్సవం నీ విజయవంతం చేయాలనీ మీర సంగీత మండలి అధ్యక్షులు పింగళి వెంకటేశ్వర రావు పిలుపునిచ్చారు. ఈ సంధ్బంగా ఆయన మాట్లాడుతూ...1984 సంవత్సరంలో ఎందరో మహానుభావులైన సంగీత ప్రియులు,కళాకారుల సమక్షంలో మీరా సంగీత మండలి ఆవిర్భవించిందన్నారు.మీరా సంగీత మండలి దినదినాభివృద్ధి చెంది ఎన్నో కార్యక్రమాలు చేపట్టి ఎందరో ప్రపంచ ప్రఖ్యాతి పొందిన కళాకారుల కచేరీలు నిర్వహించి వరంగల్ వాసుల ప్రశంసలందుకుంటుందని కొనియాడారు.అదేవిధంగా స్థానికులను ప్రోత్సహించి కళాకారులుగా తీర్చిదిద్దడంలో ప్రధాన పాత్ర పోషించిందని పేర్కొన్నారు.శాస్త్రీయ సంగీత గొప్పతనాన్ని అందరికి తెలియపరిచే విధంగా గణనీయమైన కృషి చేసిందని తెలపడానికి ఒక అధ్యక్షునిగా గర్వపడుతున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమాలు నిర్వహించడానికి ప్రధాన కారణం మీఅందరి ఆధారనాభిమనాలు, ఆశీస్సులే కారణం అని అన్నారు.మీరా కుటుంబ సభ్యుడు,సితార్ విద్వాన్సులు, సంగీత కళాశాల విశ్రాంత మాజీ ప్రధాన ఉపాధ్యాయులు,వరంగల్ గొప్పతనాన్ని నలుమూలల చాటి ఎన్నో పురస్కారాలు అందుకున్న మా పండిట్ గుమ్మడి జనార్దన్ 75 సంవత్సరాల



జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని వారి అమృతోత్సవం మీరా సంగీతోత్సవం ఈ నెల 20వ తేదిన సామ జగన్మోహన్ రెడ్డి హాల్,బాలసముద్రములో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు ముఖ్యఅథితిగా పాల్గొంటారని తెలిపారు.ఈ కార్యక్రమానికి మీ అందరికి మీరా పక్షాన అధక్షునిగా మా హృదయ పూర్వక ఆహ్వానం తెలుపుతూ అందరు తమ విలువైన సమయాన్ని మీరా కొరకు కేటాయించి పాల్గొన్న కళాకారులను ఆశీర్వదించి, జనార్దన్ కి శుభాకాంక్షలు అందచేయాలని పీవీ రావు కోరారు.

# సీఎం కప్ టార్చ్ ర్యాలీ



### - విద్యతోపాటు క్రీడల్లో నైపుణ్యత సాధించాలి
### - జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్16:** గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత,యువత క్రీడల్లో నైపుణ్యతకు సీఎం కప్ దోహదపడుతుందని మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ అన్నారు.గ్రామీణ క్రీడలకు పెద్దపీట వేయాలని, పల్లెల నుండి ప్రపంచ ఛాంపియన్లను తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో తెలంగాణ వ్యాప్తంగా నిర్వహిస్తున్న సీఎం కప్ 2024 టార్చ్ ర్యాలీ జిల్లా కేంద్రం చేరుకుంది.మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్, జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్, ఎస్పీ సుధీర్ ఆర్ కేకన్, అదనపు కలెక్టర్లు స్థానిక సంస్థలు లెనిన్ వత్సల్ టోప్పో , రెవెన్ కయూ, డేవిడ్, అడిషనల్ ఎస్పీ చెన్నయ్య,స్వాగతం పలికి ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సూచనలతో తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ నిర్వహించబోతున్న సీఎం కప్ 2024 పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రచారం కల్పించే ఉద్దేశంతో ఈ టార్చ్ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ చెప్పారు. ఇప్పటివరకు వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి,నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్,కొమరం భీమ్ ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లా, కరీంనగర్ జిల్లా పెద్దపల్లి, ములుగు భూపాలపల్లి,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రాల్లో ర్యాలీ నిర్వహించారని, జిల్లాలో మహబూబాబాద్, నెల్లికుదురు, తొర్రూరు, నుండి జనగామకు వెళ్తుందని తెలిపారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామీణ క్రీడలకు అధిక ప్రాధాన్యత కల్పిస్తూ యువత క్రీడల్లో వారి యొక్క సత్తాను చాటాలని అందుకు ముఖ్యమంత్రి కప్ మంచి అవకాశమన్నారు.ఈ కార్యక్రమంలో సీఎం కప్ నోడల్ ఆఫీసర్ ఇన్స్పెక్టర్ కన్నం మధు, జిల్లా స్పోర్ట్స్ అధికారి అనిల్, గోకుల్, రతన్ కుమార్ బోస్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ అజయ్, జిల్లా అధికారులు కలెక్టరేట్లోని అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

# యువజన సంఘాల నుంచి దరఖాస్తుల ఆహ్వానం

### - నెహ్రూ యువ కేంద్ర- వరంగల్( ఉమ్మడి జిల్లాలు)జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్16:** నెహ్రూ యువ కేంద్ర వరంగల్(ఉమ్మడి జిల్లాలు), యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వము ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో యువజన సంక్షేమ కార్యక్రమాలను నిర్వహించడానికి యువజన సంఘాల నుండి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ నేడు ఒక ప్రకటనలో తెలిపారు.నెహ్రూ యువ కేంద్ర, యువజన సంఘాల సమన్వయంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చేపట్టే కార్యక్రమాలకు యువజన సంఘం లోని సభ్యుల వయసు 18 సంవత్సరాల నుండి 29 సంవత్సరాల లోపు ఉండాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంచే రిజిస్ట్రేషన్ చేసుకున్న లేదా చేసుకోకపోయినా కూడా ఆసక్తిగల యువజన సంఘాల నాయకులు తమ ఆధార్ కార్డు జిరాక్స్ కాపీలను, యువజన సంఘ ప్రతులను తీసుకుని వచ్చి హన్మకొండలోని న్యూ బస్టాండ్ సమీపంలో గల నెహ్రూ యువ కేంద్ర కార్యాలయంలో ఈనెల అనగా అక్టోబర్ 19వ తేదీ లోపు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్తులో చేపట్టబోయే యువజన సంక్షేమ కార్యక్రమాలలో యువజన సంఘాలను భాగస్వామ్యం చేయడమే లక్ష్యమని చెప్పారు. మరిన్ని వివరాల కొరకు 0870- 2958776 సంప్రదించగలరని అన్నారు.

# జిల్లాలో నమోదైన వర్షపాతం వివరాలు

### - మహబూబాబాద్ జిల్లా(మనువల్ రెయిన్గేజస్) రైన్ఫాల్ (ఇన్ ఏంఏం)


తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి,అక్టోబర్16:

1.కొత్తగూడ : 0.0
2.గంగారాం : 0.0
3.బయ్యారం : 0.0
4.గార్ల : 0.0
5.డోర్నకల్ : 0.0
6. కురవి : 0.0
7.మహబూబాబాద్ : 0.0
8.గూడూరు : 2.2
9.కేశముద్రం : 0.0
10.నెల్లికుదుర్ : 0.0
11.నరసింహులపేట : 0.0
12.చిన్నగూడూర్ : 0.0
13.మరిపెడ : 0.0
14.దంతలపల్లి : 0.0
15.తొర్రూరు : 4.6
16.పెద్దవంగర : 2.0

మొత్తం 8.8 ఏంఏంఎస్

--------------

జిల్లా ఏవరేజ్ : 0.6ఏంఏంఎస్



# ఘనంగా లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫుడ్ డే



**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి, అక్టోబర్16:** లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీచర్స్ ఆధ్వర్యంలో వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా జెడ్పిహెచ్ఎస్ దాట్ల, పిఎస్ విద్యార్థులకు ఆహారం ప్రాముఖ్యతను తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భాగంగా క్లబ్ అధ్యక్షులు చింతల సురేష్ మాట్లాడుతూ...వరల్డ్ ఫుడ్ డే శుభాకాంక్షలు తెలియజేస్తూ ఆహారం దొరకక చాలామంది ఇబ్బంది పడుతున్నారని పిల్లలకు హెల్తీ ఫుడ్ జంక్ ఫుడ్ యొక్క తేడాను వివరించి హెల్తీ ఫుడ్నే స్వీకరించాలని, ఆహార పదార్థాలను వృధా చేయరాదని సవివరంగా చెప్పడం జరిగింది.అటు తర్వాత ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులకు పోషక విలువలు కలిగిన ఆహారాన్ని ఇవ్వడం జరిగింది. విద్యార్థులు కూడా మాట్లాడుతూ వరల్డ్ ఫుడ్ డే సందర్భంగా ఆహార ప్రాముఖ్యత తెలుసుకోవడం మరియు పోషక విలువలు గల ఆహారాన్ని తినడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఈ కార్యక్రమంలో టీచర్స్ ల అధ్యక్షులు చింతల సురేష్,పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, ఉపాధ్యాయులు రవీందర్, పాషా, అపర్ణ, కవిత, విద్యార్థులు పాల్గొన్నారు.

# హిందీలో హిట్.. మిగతా చోట్ల లైట్




టాలీవుడ్ నుంచి కల్కి తర్వాత అత్యధిక అంచనాలతో విడుదలైన పాన్ ఇండియా సినిమా.. దేవర. సెప్టెంబరు 27న ఈ చిత్రం ప్రేక్షకులను పలకరించింది. టాక్ కొంచెం అటు ఇటుగా ఉన్నా.. ఈ చిత్రం ఓపెనింగ్ వీకెండ్లో భారీ వసూళ్లే సాధించింది. ఆ తర్వాత కొంచెం డల్ అయినట్లు కనిపించినా.. దసరా సెలవులను ఉపయోగించుకుని నిలకగా కలెక్షన్లు రాబట్టింది. ఇంకా కూడా ఈ సినిమా రన్ కొనసాగుతోంది. కాకపోతే ప్రస్తుతం వసూళ్లు నామమాత్రంగా ఉన్నాయి. ఐతే పేరుకు పాన్ ఇండియా సినిమా కానీ దేవర మేజర్ వసూళ్లను తెలుగు వెర్షన్ నుంచే రాబట్టింది. 80 శాతం పైగా వసూళ్లు తెలుగు నుంచి వచ్చాయి. రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు యుఎస్‌లో, కర్ణాటకలో తెలుగు వెర్షన్ అదరగొట్టింది. కానీ సౌత్‌లో మిగతా చోట్ల దేవర పెద్దగా ప్రభావం చూపలేదు. తమిళ జనాలు దేవరను అంతగా పట్టించుకోలేదు. అక్కడ వసూళ్లు నామమాత్రం. మలయాళంలోనూ పరిస్థితి అంతంతమాత్రమే. దేవర తెలుగులో కాకుండా ప్రభావం చూపింది హిందీలో మాత్రమే. అక్కడ ఈ సినిమా హిట్ రేంజిని అందుకుంది. పెద్దగా బజ్ లేకుండా రిలీజైన దేవర హిందీ వెర్షన్‌కు మాస్ నుంచి మంచి రెస్పాన్సే వచ్చింది. తొలి వీకెండ్లో రూ.25 కోట్లకు పైగా గ్రాస్ కలెక్షన్లు రాబట్టింది దేవర. ఆ ఊపు చూస్తే వంద కోట్ల మార్కును కూడా అందుకుంటుందా అనే చర్చ నడిచింది. కానీ దేవర ప్రస్తుతానికి హిందీలో రూ.65 కోట్లే కలెక్ట్ చేయగలిగింది. కానీ ఇది కూడా చిన్న నంబరేమీ కాదు. విడుదలకు ముందు దేవరకు నార్త్ ఇండియాలో బజ్ కనిపించలేదు. అడ్వాన్స్ బుకింగ్స్ నామమాత్రంగా కనిపించాయి. కానీ తొలి రోజు నుంచి సినిమా బాక్సాఫీస్ దగ్గర బలంగానే నిలబడింది. యావరేజ్ కంటెంట్ ఉన్న సినిమాతో ఈ వసూళ్లు సాధించడం విశేషమే. తెలుగులో దేవర చాలా చోట్ల బయ్యర్లకు లాభాలు అందించింది. కొన్ని ఏరియాల్లో జస్ట్ బ్రేక్ ఈవెన్ అయింది. ఓవరాల్‌గా దేవరకు సంతృప్తికర ఫలితం వచ్చినట్లే.


# మహిళల హక్కులకై ఉద్యమిద్దాం

**- అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల**







**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో (సాంబ), అక్టోబర్16:** దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని ప్రగల్భాలు పలుకుతున్న ప్రభుత్వాలు మహిళల పై జరుగుతున్న అత్యాచారాలు దాడులను నియంత్రించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమవుతున్నాయని... మహిళలను ఐక్యం చేసి మహిళల హక్కులకై ఉద్యమించాలని అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి గాడిపెల్లి ప్రమీల పిలుపునిచ్చారు. బుధవారం తొర్రూరు మండల కేంద్రంలోని ప్రజాసంఘాల కార్యాలయం పైన 2వ ఐద్వా మండల మహాసభ సందర్భంగా సంఘం సీనియర్ సభ్యురాలు పొడగంటి ఎల్లమ్మ సంఘం జెండాను ఆవిష్కరించారు. అనంతరం సంగం మండల అధ్యక్షురాలు బోర మణమ్మ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో గాడిపెల్లి ప్రమీల మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలను నియంత్రించడంలో విఫలం కావడమే కాకుండా కేంద్ర ప్రభుత్వం అత్యాచారాలు చేసిన వారిని కాపాడుతూ సన్మానాలు చేయడం విడ్డూరమని విమర్శించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మహిళల కోసం ప్రవేశపెట్టిన కొన్ని ప్రత్యేక చట్టాలు క్రింది స్థాయిలో ఆచరణకు నోచుకోవడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో మహిళలకు ఇచ్చిన హామీలు ప్రతి మహిళకు 2500 రూపాయల నగదు, కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పెంచి ఇవ్వడంతోపాటు తులం బంగారం అందజేస్తామని ఇచ్చిన హామీలను అమలు చేసి మాటను నిలబెట్టుకోవాలని అన్నారు. అక్టోబర్ 21, 22, 23 వ తేదీలలో కొత్తగూడెం జిల్లా కేంద్రంలో జరిగే ఐద్వా రాష్ట్ర మహాసభలను మహిళలందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐద్వా తొర్రూరు మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షురాలుగా బోర మణెమ్మ, కార్యదర్శి బొల్లం మమత, ఉపాధ్యక్షురాలు, పెరుమాండ్ల సరోజన, సహాయ కార్యదర్శి పొడగంటి ఎల్లమ్మ, కోశాధికారి యనమాల శైలజ, లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు జిల్లా కార్యదర్శి ప్రకటించారు. ఈ మహాసభలో సంఘం సభ్యులు దొమ్మాటి యాకమ్మ, తిమ్మిడి రమ, రమాదేవి, గుద్దేటి స్వరూప, ధరావత్ సునీత, డొనుక ఏకాంత, పద్మ తదితరులు పాల్గొన్నారు.





## మెగా రివ్యూ జరుపుకుంటున్న

# విశ్వంభర

ఇటీవలే విడుదలైన విశ్వంభర టీజర్ కొచ్చిన మిశ్రమ స్పందన ఊహించినట్టే చిరంజీవి దాకా వెళ్ళిపోయింది. వివిఎక్స్ క్వాలిటీ మీద అధిక శాతం నెగటివ్ రెస్పాన్స్ రావడంతో సోషల్ మీడియా ట్రోలింగ్ గట్టిగానే జరిగింది. యాంటీ ఫ్యాన్స్ పనిగా కొందరు అభిమానులు సమర్ధించుకున్నప్పటికీ 5జి కాలంలో గ్రాఫిక్స్ నాణ్యతను చిన్న పిల్లాడు సైతం సులభంగా జడ్జ్ చేయగలుగుతున్నాడు. ఆది పురుష్ బాలేదనే సంగతి పక్కనపెడితే ఆన్ లైన్ పోస్ట్ మార్టం వల్లే ఎక్కువ డ్యామేజ్ జరుపుకుంది. ఇప్పుడు విశ్వంభరకు సైతం అలా జరిగే సూచనలు ఉండటంతో మెగా టీమ్ వెంటనే అలెర్టయిపోయింది. అంతర్గత సమాచారం మేరకు పొరపాటు ఎక్కడ జరిగిందో తెలుసుకునే పనిని చిరంజీవే స్వయంగా పర్యవేక్షిస్తున్నారట. భోళా శంకర్ డిజాస్టర్ తర్వాత అదే పనిగా ఇంత గ్యాప్ తీసుకుని, కళ్యాణ్ కృష్ణకు ఓకే చెప్పిన సినిమాను వదలుకుని మరీ విశ్వంభరకు ఓటేశారు మెగాస్టార్. అలాంటప్పుడు రాజీపడే సమస్యే ఉండదు. కానీ ఊహించని విధంగా విశ్వంభరకు ఇలాంటి టాక్ రావడంతో తనతో గతంలో పని చేసి, ఎక్కువ ర్యాపో ఉన్న ఒకరిద్దరు దర్శకులతో దీని గురించి చర్చిస్తున్నట్టు తెలిసింది. వశిష్టకు ఇబ్బంది లేకుండా ఏం చేస్తే బాగుంటుందనే దాని మీద చోటా కె నాయుడు సైతం వీటిలో పాల్గొంటున్నారట. విడుదల ఎప్పుడో మేలో అనుకుంటున్నారు కాబట్టి చేతిలో ఇంకా ఆరు నెలలకు పైగా సమయముంది. ఒకటికి పదిసార్లు అవుట్ ఫుట్ చెక్ చేసుకోవచ్చు. షూటింగ్ దాదాపు అయిపోయింది కనక టెన్షన్ లేదు. ఒక క్రమ పద్ధతి ప్రకారం అన్నీ సర్దుబాటు చేయొచ్చు. యువి బడ్జెట్ విషయంలో కాంప్రోమైజ్ అయ్యే బాపతు కానప్పటికీ ఇలా ఎందుకు జరిగిందో విశ్లేషణ చేసుకోవాలి. టీజర్ లో చూపించిన కొన్ని షాట్స్ అసలు సినిమాలో లేవని, లెన్త్ కోసం ఏఐ వాడితే అవే చేటు చేశాయని చిత్ర బృందం భావిస్తోందట. ఈ డ్యామేజ్ తగ్గాలంటే ట్రైలర్ తో సరిచేయాలి. రిలీజ్ దూరంలో ఉంది కనక వెయిటింగ్ తప్ప వేరే ఆప్షన్ లేదు.



# ప్రియదర్శితో సమంత మూవీ..

స్టార్ బ్యూటీ సమంత గురించి ప్రత్యేకంగా పరిచయం అక్కర్లేదు. మయోసైటిస్ కారణంగా కొన్నాళ్లు సినిమాలకు దూరంగా ఉంటున్న ఆమె ప్రస్తుతం మళ్లీ రీఎంట్రీ ఇచ్చేందుకు రెడీ అవుతుంది. ప్రస్తుతం సెలెక్టివ్ గా సినిమాలతో పాటు వెబ్ సిరీస్‌లు చేసుకుంటూ వెళ్తోంది. తాజాగా ఆమె నటిస్తున్న "సిటాడెల్: హనీ బన్నీ" వెబ్ సిరీస్ అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్‌కు రెడీ అవుతోంది. ఇదిలా ఉండగా, ఆమె సెలెక్టివ్ సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు సిద్ధం అవుతుంది. ఆమె చివరి చిత్రం విజయ్ దేవరకొండతో తీసిన ఖుషి సినిమా. ఇది బాక్సాపీసు వద్ద యావరేజ్ గా నిలిచింది. తన సొంత ప్రొడక్షన్ హౌస్ ట్రలాల మూవీంగ్ పిక్చర్స్ బ్యానర్‌పై తనే లీడ్ క్యారెక్టర్ లో 'మా ఇంటి బంగారం' అనే సినిమాను ప్రకటించింది. తాజాగా మరో సినిమాను నిర్మించబోతున్నట్లు తెలుస్తోంది. ఈ సినిమాలో ఆమె హీరోయిన్‌గా నటించబోతుందట. అయితే, ఈ సినిమాలో ఆమె టాలెంటెడ్ యాక్టర్ ప్రియదర్శితో రొమాన్స్ చేసేందుకు సిద్ధమవుతున్నట్లుగా వార్తలు చక్కర్లు కొడుతున్నాయి. ప్రియదర్శితో సమంత జోడీ కట్టనుందన్న వార్త ప్రస్తుతం అభిమానుల్లో క్యూరియాసిటీని క్రియేట్ చేస్తుంది. ఇక సమంత పలు చిన్న సినిమాలను తన సొంత బ్యానర్‌పై నిర్మించేందుకు సిద్ధమవుతోంది. మరి ప్రియదర్శి-సమంత కాంబినేషన్‌లో నిజంగానే సినిమా వస్తుందా లేదా అనేది అధికారిక ప్రకటన వచ్చే వరకు చూడాల్సిందే.

# అబ్బాయిలకు లేని షరతులు అమ్మాయిలకు ఎందుకు? : నయనతార

దక్షిణాది సినీ పరిశ్రమలో టాప్ హీరోయిన్‌గా పేరు తెచ్చుకున్నారు నయనతార. తెలుగు, తమిళ భాషల్లో బిజీ హీరోయిన్‌గా, అత్యధిక పారితోషికం అందుకున్న హీరోయిన్‌గా ఆమెది ఓ రికార్డు. ఇప్పటికీ తన క్రేజ్ ఏ మాత్రం తగ్గలేదు. ఇటీవల దక్షిణాదిలో హాయ్యెస్ట్ పెయిడ్ కథానాయికగా ఆమె పేరే వినిపించింది. అయితే మొదట్లో తను సినీ రంగంలోకి వస్తానని అనుకోలేదని, అసలు ఈ రోజు ఇంతటి పేరు, ప్రఖ్యాతులకు నేను అర్హురాలిని అవుతానని ఎప్పుడూ ఊహించలేదని చెబుతూ ఇటీవల ఓ సందర్భంలో తన పాత రోజులను, కెరీర్‌లో మొదటి అవకాశాం ఎలా వచ్చిందో ఓ మ్యాగ్‌జైన్ ఇంటర్వ్యూలో చెప్పుకొచ్చారు నయనతార.మలయాళ దర్శకుడు సత్యన్ అంతిక్కడ్ ఓ వీక్లీ పత్రికలో నా ఫోటో చూసి పిలిపిస్తే వెళ్లాను. హీరో జయరామ్‌తో తను తెరకెక్కించబోయే సినిమాలో నటిస్తావా అని అడిగాడు.వినగానే నాకు నిజమా.. కలా అనిపించింది. నిజానికి నేను సినిమాల్లోకి వస్తానని.. వెళతానని ఎప్పుడూ అనుకోలేదు. నాకు ఈ అవకాశం వచ్చిన సంగతి అమ్మానాన్నలకు చెప్పాను. వాళ్లు ఏ మాత్రం అభ్యంతరం చెప్పలేదు. నీ ఇష్టం అని నాకే నిర్ణయాన్ని వదిలేశారు. సాధారణంగా అమ్మాయిలు నటిస్తామంటే చాలా మంది తల్లిదండ్రులు వద్దని చెబుతారు. సినీ పరిశ్రమ అంటే వెళ్లొద్దని చెబుతారు.అసలు ఇలా ఎందుకో నాకు అర్థం కాదు. నటన కూడా ఒక కెరీరే కదాఈ రంగంలో మంచి పేరు సంపాందించుకున్న వాళ్లు ఎంత మంది లేరు. ఈ విషయంలో అబ్బాయిలకు లేని షరతులు అమ్మాయిలకు ఎందుకు? నాకు మాత్రం మా తల్లిదండ్రుల సపోర్ట్ లభించింది. అలా వాళ్ల ప్రోత్సహంతోనే మనసిక్కరే మలయాళ సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చాను. ఆ తరువాత అనతి కాలంలోనే కెరీర్‌లో పెద్ద హీరోల తో నటించే అవకాశం వచ్చింది" చెప్పుకొచ్చారు నయనతార.

